



కిన్నెరసాయి మృతదేహం వద్ద విలపిస్తున్న తల్లి మార్తమ్మ

యూరియా కోసం ఆందోళన

● రోడ్డెక్కి నిరసన తెలిపిన రైతన్న



ఎరువుల కోసం కార్యాలయాన్ని చుట్టుముట్టిన రైతులు

వెలుగోడు, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలో యూరియా కోసం రైతులు ఆందోళన చేపట్టారు. పంటలకు యూరియా వేసే సమయంలో కొరత ఏర్పడంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఆర్బీకేలకు, సొసైటీకి వచ్చే అరకొర ఎరువులు కొందరు బడా నేతలు గద్దల్లా తన్నుక పోవడంతో చిన్న, సన్నకారు రైతులు ఎరువులు దొరకక పడరాని పాట్లు పడుతున్నారు. బుధవారం సహకార సంఘానికి నాలుగు వందల బస్తాల యూరియా వచ్చింది. దానిని పంపిణీ చేసేందుకు అధికారులు సిద్ధం కాగా రైతులు భారీగా తరలివచ్చారు. కొంతమంది రైతులు తమకు ఎరువులు అందడం లేదంటూ ఆందోళన చేశారు. మరి కొంత మంది రైతులు ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో అధికారులు రైతుకు ఒక్క బస్తా చొప్పున పంపిణీ చేసి మమ అనిపించారు.

సోలార్ భూముల పరిశీలన



రికార్డులను పరిశీలిస్తున్న జేసీ విష్ణుచరణ్

గడివేముల, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గని గ్రామంలో సోలార్ పరిశ్రమకు కేటాయించిన భూములను బుధవారం జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ పరిశీలించారు. సర్వేనంబర్ 748ఎలో దాదాపు 600 ఎకరాలు సోలార్‌కు కేటాయిం చారని తహసీల్దార్ వెంకటరమణ జేసీకి వివరించారు. జేసీ విష్ణుచరణ్ సోలార్ పరిశ్రమకు కేటాయించిన భూమి రికార్డులను, మ్యాప్‌లను పరిశీలించారు. వాటి భూమి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు కృషి చేయాలి

● నేరాల నియంత్రణే లక్ష్యంగా పనిచేయాలి
● ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా
● నేర సమీక్ష సమావేశం



నేర సమీక్ష నిర్వహిస్తున్న ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా

నంద్యాల టౌన్, ఆగస్టు20(ఆంధ్రజ్యోతి): జిల్లాలో శాంతి భద్రతలకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా పోలీసు యంత్రాంగంతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పోలీసు నేరాల నియంత్రణే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. రానున్న వినాయక చవితి పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. గణేశ్ ఉత్సవాల్లో డీజేలు వాడరాదన్నారు. వినాయక ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుని పాత నేరస్థులను బౌండోవర్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ మందా జావళి, ఎస్పీ డీఎస్పీ శ్రీనివాస రెడ్డి, డీఎస్పీలు ప్రమోద్ కుమార్, రామాంజి నాయక్, సీఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేద్దాం

● కర్నూలు జిల్లా ప్రధాన న్యాయాధికారి జి.కబర్ది



మాట్లాడుతున్న కర్నూలు జిల్లా ప్రధాన న్యాయాధికారి జి.కబర్ది

కర్నూలు లీగల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): సెప్టెంబరు 13న జరగబోయే జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేద్దామని కర్నూలు జిల్లా ప్రధాన న్యాయాధికారి జి.కబర్ది పోలీసు అధికారులను కోరారు. స్థానిక న్యాయ సేవా సదన్ భవనంలో బుధవారం జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన పోలీసు అధికారులనుద్దేశించి మాట్లాడారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లలో కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులే కాకుండా ప్రిలిటిగేషన్ కేసులను కూడా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. క్రిమినల్ కేసుల్లో రాజీకి వీలున్న కాంపౌండబుల్ కేసులు, మోటారు యాక్సిడెంట్ కేసులు, భూసేకరణ కేసులు కూడా పరిష్కరించుకోవాలని, ఇందుకుగానూ పోలీసు, రెవెన్యూ, ఎక్సైజ్ అధికారులు కృషిచేయాలని అన్నారు. సంబంధిత అధికారులు జాతీయ లోక్‌అదాలత్‌లో వీలైనంత వరకు ఎక్కువ కేసులను పరిష్కరిం చేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లకు సంబంధించిన పోలీసు, ఎక్సైజ్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



ఆరు మంది చిన్నారులను పొట్టన పెట్టుకున్న నీటి కుంట ఇదే

అయ్యో..పాపం!



విలపిస్తున్న కుటుంబ సభ్యులు

వివరాలు 7లో

● సరదాగా స్నానం చేసేందుకు వెళ్లి మృత్యుఒడిలోకి..
● ఆరుగురిని బలి తీసుకున్న నీటి గుంత
● కన్నవాళ్లకు కడుపు కోత
● శోకసంద్రంగా మారిన చిగిలి
● సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి



దుర్గప్రసాద్



భీమేష్ (ఫైల్)



సాయికిరణ్ (ఫైల్)



కిన్నెర సాయి (ఫైల్)



మహబూబ్ బాషా (ఫైల్)



వినయ్ (ఫైల్)



శశికుమార్ (ఫైల్)

బాబు లే బాబు.. చిన్నా కళ్లు తెరవరా.. నాయనా లేచి రారా.. అంటూ కన్నవారు ఆక్రందనలు.. ప్రతిఒక్కరికి కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. పదేళ్లకే నూరేళ్ల నిండాయి ఆ చిన్నారులకు.. సరదా కోసం వెళ్లి మృత్యుఒడికి చేరి కన్నవారికి కడుపు కోత మిగిల్చారు ఆ ఆరుగురు.. వారంతా పదేళ్ల చిన్నారులు.. ఒకే పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్నారు.. మిత్రులంతా కలిసి ఆడుతూ పాడుతూ బుధవారం ఒడికి వెళ్లి వచ్చారు. పాఠశాల వదల గానే పుస్తకాల సంచులు ఇంట్లో పెట్టారు. గ్రామానికి అర కిలోమీటరు దూరంలో ఉన్న కొండల్లోని గరుసు గుంతలు వద్దకు వెళ్లారు. అప్పటికే గుంతలన్నీ వర్షపు నీటితో నిండి పోయి ఉన్నాయి. సరదాగా స్నానం చేసేందుకు ఏడుగురు చిన్నారులు ఆగుంతల వద్దకు చేరుకున్నారు. ఒకరు మాత్రం గట్టుపైనే నిలబడ్డాడు. ఆరుగురు మిత్రులు కలిసి గుంత లోకి దిగారు. ఈత రాక నీటి మునిగి ఒక్కొక్కరుగా ఐదుగురు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. ఒకరు మాత్ర కొనఊపిరి కొట్టుమిట్టాతుండగా ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆరుగురు చిన్నారులు మృత్యుఒడి చేరి కన్నవారికి కడుపుకోతను మిగిల్చారు. ఈఘటనను చూసిన ప్రతిఒక్కరూ అయ్యో పాపం ఎంత ఘోరం జరిగిపోయింది అంటూ కన్నీటి పర్యంతమవుతున్నారు. ఈఘటన చిగిలి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



కిన్నెరసాయి మృతదేహన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకుంటున్న సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్



రోధిస్తున్న సాయికిరణ్ కుటుంబ సభ్యులు



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఇదే

కొత్త బార్ పాలసీ విధానం

● జిల్లాలో 21 బార్లకు దరఖాస్తులు ఆహ్వానం
● ఈ నెల 26వ తేదీ వరకు గడువు
● గీత కార్మికులకు 30వ తేదీ వరకు..
● ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ వి.రాముడు



మాట్లాడుతున్న ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ వి.రాముడు

డోన్ రూరల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రభుత్వం కొత్త బార్ పాలసీ విధానాన్ని అమలుచేసిందని జిల్లా ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపరింటెండెంట్ వి.రాముడు అన్నారు. బుధవారం డోన్ ఎక్సైజ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం కొత్త బార్ పాలసీ విధానంలో వెసలుబాటు ఇచ్చిందని అన్నారు. జిల్లాలో 21 బార్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఈనెల 26వ తేదీ సాయంత్రం లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. నంద్యాలతో పాటు నందికొట్కూరు, ఆళ్లగడ్డ, డోన్, ఆత్మకూరు, బేతంచెర్లకు బార్ల ఏర్పాటు కోసం అనుమతులకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. గీతకార్మికులకు రిజర్వేషన్ కోటాలో ఈనెల 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకునే వెసలుబాటు ప్రభుత్వం కల్పించిందన్నారు. బార్ అనుమతులు పొందిన వారు ఆరు విడతల్లో డబ్బులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. బార్ కాలపరిమితి మూడేళ్లు ప్రభుత్వం ఇస్తుందన్నారు. బార్ అనుమతి పొందిన వారు 14గంటలు నడుపుకోవడానికి అవకాశం కల్పించిందన్నారు. నూతన బార్ పాలసీ విధానం వచ్చే నెల ఒకటో తేదీ నుంచి అమలులోకి వస్తుందన్నారు. సమావేశంలో ఎక్సైజ్ సీఐ వరలక్ష్మి, స్క్వాడ్ సీఐ లక్ష్మణ్‌దాస్, ఎస్ఐ సోమశేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల టౌన్ : రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం విడు దల చేసిన నూతన బార్ లైసెన్స్ లో భాగంగా నంద్యాల జిల్లాలో కల్లు గీత కార్మికులకు రెండు బార్లు కేటాయించినట్లు ఎక్సైజ్ ఈఎస్ రవికుమార్ బుధవారం తెలిపారు. నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో గౌడ్ కులస్తులకు, డోన్‌లో ఈడిగ కులస్తుల వారు దరఖాస్తులు చేసుకోవచ్చు పేర్కొన్నారు. దరఖాస్తు దారుడు నాన్ రిఫండబుల్ మొత్తం రూ.5లక్షలు ప్రాసెసింగ్ రుసుం రూ.10వేలు చెల్లించాలని వివరించారు. లైసెన్స్ పొందాక రూ.27.5లక్షలు ఏడాదికి చెల్లించాలని అన్నారు.

శ్రీశైలంలో హుండీ లెక్కింపు

● రూ.4.51 కోట్లు ఆదాయం



శ్రీశైలంలో హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న శివసేవకులు

నంద్యాల కల్చరల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): శ్రీశైల దేవస్థానంలో బుధవారం హుండీల లెక్కింపు నిర్వహించారు. ఈ హుండీల ద్వారా రూ.4,51,62,522 నగదు రూపేనా వచ్చినట్లు ఆలయ ఈఓ శ్రీనివాసరావు తెలిపారు. గడిచిన 27 రోజులకు సంబంధించిన ఈ ఆదాయం సమకూరిందన్నారు. నగదుతో పాటు 16.45 తులాల బంగారు, 5.840 కిలోల వెండి, 598 యుఎస్ఏ డాలర్లు, 100 న్యూజిలాండ్ డాలర్లు, 100 సింగపూర్ డాలర్లు, 10 ఇంగ్లాండు పౌండ్స్, 100 ఈరోస్, 300 ఓమన్‌బైసా, 20 కెనడా డాలర్లు, ఒక కువైట్ దినార్, 115 సౌదీ అరేబియా రియాల్స్, 102 కతార్ రియాల్స్ మొదలైన విదేశీ కరెన్సీ కూడా లభించాయి.

ఐదేళ్ల వైసీపీ పాలనలో విధ్వంసం

● చెంచుల జీవన ప్రమాణాల పెంపునకు కృషి
● ఏడాదిలోనే శ్రీశైలం ఐటీడీఏకు రూ.10కోట్ల నిధులు
● రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి

ఆత్మకూరు, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): ఐదేళ్ల వైసీపీ పాలనలలో రాష్ట్రం విధ్వంసకరంగా మారిందని రాష్ట్ర స్త్రీ, శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆరోపించారు. ఈ మేరకు బుధవారం ఆత్మకూరు పట్టణంలోని అర్బన్ కాలనీలో రూ.25లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటుచేసిన నల్లమల నన్నారీ తయారీ కేంద్రాన్ని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డితో కలిసి ప్రారంభించారు. ముందుగా ఆమె నన్నారీ ప్లాంట్‌ను సందర్శించి పనితీరు గురించి ఇక్కడి చెంచులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వారి సమస్యలపై ఆరా తీశారు. అనంతరం మంత్రి సంధ్యారాణి మా ట్లాడుతూ సీఎం చంద్రబాబు గిరిజన సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించారని గుర్తుచేశారు. ఇంతకాలం మూడు రోజుల పాటు కష్టపడితే కేవలం వంద నన్నారీ బాటిళ్లు తయారయ్యేవని, అదే నన్నారీ ప్లాంట్ ద్వారా ఒక్కరోజులోనే వెయ్యి బాటిళ్లను తయారీ చేసే వెసులుబాటు కల్పిస్తున్నట్లు చెప్పారు. దీనిద్వారా సుమారు 1500 గిరిజన మహిళలు ఉపాధి పొందే అవకాశం ఉందన్నారు. శ్రీశైలం కేంద్రంగా గిరిజన ఉత్పత్తుల కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు శంకుస్థాపన చేశామన్నారు. చెంచుల జీవన ప్రమాణాల మెరుగుకోసం శ్రీశైలం ఐటీడీఏకు ఏడాదిలోనే రూ.10కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు. మిగతా 6లో...



నల్లమల నన్నారీ తయారీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి సంధ్యారాణి

విదేశాలకు ఉత్పత్తుల ఎగుమతిపై అవగాహన

కర్నూలు న్యూసిటీ, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): పోస్టల్ శాఖ ద్వారా తమ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసుకునే వ్యాపారులకు 22న అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పోస్టల్ సూపరింటెండెంట్ జి.జనార్ధన్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాతబస్టాండు ప్రధాన తపాలా కార్యాలయంలో జరిగే అవగాహన కార్యక్రమానికి కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలకు సంబంధించిన క్లస్టర్ల ప్రతినిధులు హాజరవతున్నారన్నారు. తమ ఉత్పత్తులు, వస్తువులను ఎగుమతి చేయాలనుకునే చిన్న వ్యాపారులు, ఉత్పత్తిదారులు, ఐఈసీ హోల్డర్లకు ఒక మంచి అవకాశమన్నారు. ఉత్పత్తులను విదేశాలకు ఎగుమంతి చేయాలనుకునే వారికి తపాలా శాఖ పూర్తి సహకారాలు అందిస్తుందన్నారు. ఈ అవగాహన కార్యక్రమానికి వ్యాపారవేత్తలు, చిన్నవ్యాపారులు, ఉత్పత్తిదారులు హాజరై వ్యాపారాన్ని విదేశాల్లో అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ అధికారి హెచ్.గరీబ్‌బాషా ఫోన్ నంబర్ 8979286405ను సంప్రందించాలన్నారు.

జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు హర్షద్ బాషా


హర్షద్‌బాషాను అభినందిస్తున్న నాయకులు

కర్నూలు స్పోర్ట్స్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురంలో ఈ నెల 14 నుంచి 17 వరకు జరిగిన జూనియర్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాస్కెట్‌బాల్ టోర్నమెంటులో పాల్గొని ఉత్తమ ప్రదర్శన కనబరచిన ఎస్కే హర్షద్ బాషా 75వ జాతీయ స్థాయి జూనియర్ బాస్కెట్‌బాల్ టోర్నమెంటుకు కర్నూలు నుంచి ఎంపికయ్యాడు. పంజాబ్‌లోని లూథియానాలో జరుగుతున్న టోర్నమెంటుకి కర్నూలు క్రీడాకారులు ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమని జిల్లా కార్యదర్శి భాను ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ యువ నాయకుడు గౌతమ్‌రెడ్డి, ఎన్‌వీఆర్ లాడ్జి అధినేత వెంకటరెడ్డి సెయింట్ జోసెఫ్ కాలేజీలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న హర్షద్ బాషాకు నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు ముస్తహీర్, ప్రతినిధులు సురేంద్రబాబు, వలి, మధు తదితరులు పాల్గొన్నారు.

మంత్రాలయం హుండీ ఆదాయం రూ.3.35 కోట్లు


హుండీని లెక్కిస్తున్న శంకర్‌వాణి సేవా సమితి సభ్యులు

మంత్రాలయం, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠం హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. గడిచిన 22 రోజులకు భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా రూ.3,35,31,756 నగదు రూపంలో వచ్చినట్లు మఠం ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్లు ఎస్కే శ్రీనివాసరావు,వెంకటేష్ జోషి, మేనేజర్, ఈఈ సురేష్ కోణాపూర్ తెలిపారు. గురు రాజాంగణ భవనంలో దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ లెక్కింపులో బళ్లారికి చెందిన శంకర్‌వాణి సేవా సమితి 175 మంది సభ్యులు పాల్గొన్నారు. నగదుతో పాటు 1.440 కిలోల వెండి, 7.4 తులాల బంగారు, వివిధ దేశాలకు చెందిన కరెన్సీ వచ్చింది. ఈ లెక్కింపులో ఎస్‌బీఐ మేనేజరు రాజశేఖర్, శ్రీపతి ఆచార్, అనంత పురాణిక్, జేపీ స్వామి, ఆడిటర్ దత్తుస్వామి, కృష్ణమూర్తి, సుజ్ఞానేంద్ర, శ్రీపాద ఆచార్, నరసింహా దేశాయ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


అందాలలో అహో మహోదయం..


సెలయేళ్ల సవ్వడులు

- ఊటీని తలపిస్తున్న నల్లమల
- కేజీ రోడ్డుపై కనువిందు చేస్తున్న ప్రకృతి సోయగం
- ఆహ్లాదాన్ని పంచుతున్న రోళ్లపెంట ఘాట్
- సెల్ఫీలతో సందడి చేస్తున్న పర్యాటకులు


ఆహ్లాదాన్ని పంచుతున్న నల్లమలలోని రోళ్లపెంట ఘాట్ అందాలు


పట్టపగలే వాహనానికి లైట్లు వేసుకుని కేజీరోడ్డుపై ప్రయాణం


ఊటీని తలపించేలా నల్లమల కొండలు

'అందాలలో అహో మహోదయం.. భూలోకమే నవోదయం..' అంటూ సాగిన సినీ గేయం మాదిరిగానే నల్లమల అందాలు ప్రకృతి ప్రేమికులను కట్టి పడేస్తున్నాయి. ఊటీని తలపిం చేలా నల్లమల కొండలు కనువిందు చేస్తున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో కొన్నిరోజులుగా నల్లమల అటవీ ప్రాంతంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వానలు తగ్గినప్పటికీ ఆకాశంలోని మేఘాలు సైతం నల్లమల కొండల అంచుల్ని తాకుతూ.. నిరంతరం మంచు కురిసినట్లు అనుభూతిని ఇస్తున్నాయి. ప్రత్యేకించి రోళ్లపెంట ఘాట్ వద్ద వున్న కొండ ప్రాంతాల్లో మంచు తరహాలో చిరుజల్లులతో కూడిన వర్షం కురుస్తోంది. దీంతో నల్లమలలోని కొండలన్నీ మంచుతో కప్పబడినట్లు దర్శనమిస్తున్నాయి. ఊటీ మాదిరిగా రోళ్లపెంట ఘాట్ ఉండటంతో కర్నూలు-గుంటూరు జాతీయ రహదారి మీదుగా వెళ్లే ప్రయాణికులు, వాహన చోదకులు అక్కడ వాహనాలను నిలుపుకొని నల్లమల అందాలను వీక్షిస్తున్నారు. అక్కడే కాసేపు సేదతీరి సెల్ఫీలతో సందడిగా చేస్తున్నారు. కేజీరోడ్డుకు ఇరువైపుల ఉండే పచ్చదనం ప్రకృతే ఆహ్వానం పలుకుతున్నట్లుగా అద్భుతంగా కనిపిస్తోంది.

● ఆత్మకూరు, ఆంధ్రజ్యోతి

అన్నదాతకు ఆధార్ తరహా గుర్తింపు సంఖ్య

● వీటి ద్వారానే అన్ని పథకాలు అమలు



రైతుకు జారీ కానున్న విశిష్ట సంఖ్య పత్రం

కర్నూలు అగ్రికల్చర్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఆధార్ కార్డు ఇచ్చినట్లుగానే అన్నదాతలకు ప్రత్యేకంగా ఒక విశిష్ట గుర్తింపు పత్రం ఇచ్చేందుకు సమాయత్తమైంది. గత సంవత్సరం ప్రవేశ పెట్టిన ఈ కార్యక్రమం ప్రస్తుతం ఈ ఏడాది ఫిబ్రవరిలో అన్ని రాష్ట్రాల వ్యవసాయ శాఖలు ప్రారంభించాయి. ప్రస్తుతం ఆధార్‌తో సేవలను తరుచు ప్రతి పౌరుడు ఎలా అందుకుంటున్నారో.. అదే రీతిలో రైతు విశిష్ట సంఖ్య గుర్తింపు పత్రంతో ప్రభుత్వం అమలు చేసే పథకాలను పొందగలరనీ వ్యవసాయ శాఖ అధికార వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో ఆరున్నం లక్షల మంది రైతులు ఉండగా.. ఇప్పటికే 5 లక్షల మందికి విశిష్ట గుర్తింపు కార్డు జారీ ప్రక్రియ పూర్తయింది. రైతుకు ఒక విశిష్ట సంఖ్య ఇవ్వాలని సంకల్పించిన భారత ప్రభుత్వం ఆయా రాష్ట్రాల్లోని ప్రభుత్వాలకు త్వరితగతిన ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల ఈ కార్యక్రమం ప్రగతి గురించి వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీరావు అన్ని జిల్లాల వ్యవసాయ శాఖ జేడీలతో సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 8వ తేదీన రైతు సేవా కేంద్రాల్లో పని చేసే వ్యవసాయ ఉద్యాన సహాయకులతో నమోదు ప్రక్రియను చేపట్టారు. ప్రధానమంత్రి కిసాన్ యోజన కింద లబ్ది పొందే రైతు కుటుంబాల ఆధారంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ఈ ప్రక్రియను వేగవంతం చేశారు. రైతు రిజిస్ట్రేషన్ చేయించుకున్న సమయం లోనే రైతు సెల్‌కు పంపిన సంఖ్య తాత్కాలికమే అయినప్పటికీ ఆ తర్వాత భారత ప్రభుత్వం జారీ చేసే సంఖ్య విశిష్ట సంఖ్య కానుంది. ఆ సమయంలోనే రైతుకు ఒక గుర్తింపు పత్రం కూడా జారీ చేస్తారు. సొంత భూమి కలిగిన రైతులకు ఈ సంఖ్య జారీ అవుతుంది. ఆ విశిష్ట గుర్తింపు కార్డులో సాగు భూమి వివరాలు, పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్‌కార్డు, సెల్ నెంబర్ తదితర ఆధారాలతో వ్యవసాయ శాఖ సహాయకు లను కలిసినప్పుడు నమోదు చేసి ఇటీవల ఒక సంఖ్యను రైతు సెల్‌ఫోన్‌కు పంపారు. ప్రభుత్వం రైతులకు అమలు చేసే వివిధ పథకాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం పంటల బీమా, పెట్టుబడి రాయితీ, సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, పచ్చిరొట్టె విత్తనాలు, భూసార పరీక్షలు, వర్షాలు ఆయా సీజన్లలో ఎంత మొత్తంలో కురిసేది, మార్కెటింగ్ శాఖలో వసతులు ప్రయోజనాలు ఇలా అనేక రకాల పథకాలు, కార్యక్రమాలు రైతుకు అందాలంటే ఇకపై ఈ విశిష్ట సంఖ్యనే ఆధారం కానుంది.

ఐదేళ్ల వైసీపీ పాలనలో విధ్వంసం


నన్నారీ తయారీని పరిశీలిస్తున్న మంత్రి సంధ్యారాణి

5వ పేజీ తరువాయి

టైగర్ ప్రాజెక్ట్ పేరిట చెంచులను అటవీ శాఖ అధికారులు అడవుల నుంచి వెళ్లగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆమె దృష్టికి తీసుకురాగా అలాంటివేమి జరగవని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం పరిపాలనలో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్‌గా నిలిచాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ సదాభార్గవి, నంద్యాల కలెక్టర్ రాజకుమారి, ఆలయ ఈవో శ్రీనివాసరావు, శ్రీశైలం ఐటీడీఏ పీవో వెంకటశివప్రసాద్, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రెడ్డి, ఆత్మకూరు ఆర్డీవో నాగజ్యోతి, తహసీల్దార్ రత్నరాధిక, మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు, శ్రీశైలం ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ వంగాల శివరామిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ షాబుద్దిన్, టీడీపీ మండల, పట్టణాధ్యక్షులు రవీంద్రబాబు, వేణుగోపాల్ ఉన్నారు. మంత్రి పర్యటనను ఆత్మకూరు డీఎస్పీ రామాంజినాయక్, అర్బన్ సీఐ రాము పర్యవేక్షించారు.

రూ.కోటి నిధులతో మార్కెటింగ్ సెంటర్ : శ్రీశైలం దేవస్థానం పరిధిలో రూ.కోటి డీఏ-జగ్యే నిధులతో నిర్మించనున్న ట్రైబల్ మల్టీపర్పస్ మార్కెటింగ్ సెంటర్‌ను బుధవారం మంత్రి గుమ్మడి సంధ్యారాణి, శ్రీశైలం, నందికొట్కూరు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి, గిత్తా జయసూర్యలు ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ.. ట్రైబల్ మల్టీపర్పస్ మార్కెటింగ్ సెం టర్ వరం లాంటిదని అన్నారు. ఈ కేంద్రం ఏర్పాటైతే శ్రీశైలం, పరిసర ప్రాంతాల్లోని గిరిజన సమాజానికి సామాజిక, ఆర్థిక అభివృద్ధి కొత్త దశ లభిస్తోందని అన్నారు. గిరిజనులు ఉత్పత్తి చేసే వివిధ దిగుబడులు, వనరులు, వనజన్య ఉత్పత్తులు, హస్తకళలు, చిన్న తరహా పరిశ్రమల ఉత్పత్తులు మధ్యవర్తుల ప్రమేయం లేకుం డా తగిన ధరలకు నేరుగటా విక్రయించుకునే వెసులుబాటు కలుగుందని అన్నారు.

కర్నూలు- విజయవాడకు బస్సు సర్వీసు

కర్నూలు న్యూసిటీ, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ సంస్థ అధ్వర్యంలో కర్నూలు నుంచి విజయవాడకు ప్రతిరోజు రాత్రి బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు డివిజనల్ మేనేజర్ లక్ష్మీనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26 నుంచి ప్రతి రోజు రాత్రి 9 గంటలకు నాన్-ఏసీ హైటెక్ బస్సును ప్రారంభిస్తున్నామన్నారు. ఈ బస్సు కర్నూలులోని హరిత హోటల్ నుంచి బయలుదేరి ఆర్టీసీ బస్టాండు, రాజవిహార్, ప్రభుత్వ ఆసుపత్రి మీదుగా విజయవాడలోని కంకిపాడు, పోరంకి, గోశాల మీదుగా ఆటోనగర్ ప్రాంతాల వరకు వెళ్తుందన్నారు. పెద్దలకు రూ.850, పిల్లలకు రూ.680 చార్జీలు వసూలు చేస్తారన్నారు. అదే విధంగా నంద్యాల ఆంజనేయస్వామి ఆలయం నుంచి ప్రతి రోజు రాత్రి 11 గంటలకు విజయవాడకు బస్సు ఏర్పాటు చేశామన్నారు. మరిన్ని వివరాలకు 9989253387(కర్నూలు), 9010177055 (నంద్యాల) నంబర్లను సంప్రందించాలన్నారు.

రైతన్నలు తస్మాత్ జాగ్రత్త

- పాముల రూపంలో పొంచి ఉన్న ప్రమాదం
- నాటు వైద్యంను ఆశ్రయించొద్దు
- ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స ఎంతో మేలు

గోనెగండ్ల, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో పొలాల్లో పాముల సంచారం అధికంగా ఉంటుంది. రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి లేక పోతే పాముకాటుకు గురయ్యే ప్రమాదం ఉంది. పట్టణాల కంటే గ్రామీణ ప్రాంతాల్లో పాముల అధికంగా సంచరిస్తుంటాయి.

ఇటీవల జిల్లాలో పాముకాటుకు గురై మృతి చెందిన వారి సంఖ్య కూడా ఎక్కువగానే ఉంది. గోనెగండ్ల మండలంలో ఆరు నెలలో దాదాపు నలుగురు పాముకాటుకు గురై మృతి చెందారు. ప్రభుత్వం ఏఎస్వీ (యాంటీ స్నేక్ వీనమ్) అనే మందును ప్రభుత్వ ఆస్పత్రిలో ఉంచుతుంది. చాలాగ్రామాల్లో నాటు వైద్యంను నమ్ముకొని ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు.

పాముల్లో రకాలు:

మన దేశంలో 250 రకాల పాములున్నాయి. 52రకాల జాతులు మాత్రమే మనిషికి ప్రమాదాన్ని చేయగలవు. అందులో విషసర్పాలు ఐదు రకాలు. తాచుపాము, కట్లపాము, రక్తపింజరి, సాస్కేల్డే, హంప్ పిట్ వైపర్. వీటిలో తాచుపాము, రక్త పింజరి, కట్లపాము మాత్రమే మన ప్రాంతంలో ఉంటాయి. నాలుగో రకమైన సాస్కేల్డ్‌వైపర్ ఉత్తర భారత దేశంలో ఉంటాయి. సముద్ర పాములన్నీ విషపూరితాలే అయితే మన దేశంలో ఆ పాము కాట్లు చాలా అరుదు.

యాంటీ స్నేక్ వీనమ్ తోనే..

పాము కాటుతో విషం ఎక్కితే కేవలం యాంటీస్నేక్ వీనమ్‌తో తప్ప మరే వైద్యంతో మనిషి బతికే అవకాశం లేదు. పాము కాటుకు గురైన వారు తప్పని సరిగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలి.

పాముకాటు వేస్తే ఏమిచేయాలి

పాము కరిచినప్పుడు ఏపాము కరిచిందో గుర్తించేందుకు ప్రయత్నించాలి. అట్లాగని సమయాన్ని వృథా చేయరాదు. పాము కాటేసిన పైభాగంలో గుడ్డను బాగా బిగించి కట్టాలి. రోగిని నడిపించకుండా ప్రత్యేక వాహనంలో వైద్యుడి దగ్గరకు తీసుకువెళ్లాలి. నోటి ద్వారా రోగికి ఎలాంటి ఆహారం ఇవ్వకూడదు. నాటు పసరు, మంత్రపు నీరు అంటూ కాలయాపన చేయరాదు. రోగికి ధైర్యం చెప్పాలి.



చికిత్స: రోగికి ఆహారం ఇవ్వకుండా సెలైన్ ఎక్కిస్తారు. ధనుర్వాతం రాకుండా ఉండేందుకు టెట్వాక్ ఇంజెక్షన్ చేస్తారు. యాంటీ స్నేకవీనమ్ ఇంజెక్షన్లు ఇస్తారు. పరిస్థితి విషమిస్తే ఐసీయూ, వెంటిలేటర్ సౌకర్యం ఉన్న ఆసుపత్రులకు రెఫర్ చేస్తారు. పాముకాటు బాధితుడికి రక్తం పరీక్షచేసి విష ప్రభావాన్ని కనుగొనే అవకాశముంది.

ఆసుపత్రికి తీసుకెళ్లాలి



గ్రామీణ ప్రాంతాల్లో పాము కాటుకు ప్రజలు ఎక్కువగా గురవుతుంటారు. పాము కరిచిన వెంటనే కాటువేసిన భాగంకు పైభాగాన దారంతో కానీ గుడ్డతో కానీ గట్టి కట్టాలి. వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లాలి. దాదాపు ప్రతి ప్రభుత్వ ఆసుపత్రుల్లో యాంటీ స్నేక్ వీనమ్ మందు తప్పని సరిగా ఉంటుంది.

● రంగారవళి, వైద్యురాలు, గోనెగండ్ల


పొలంలో వరినాట్లు వేస్తున్న మహిళా కూలీలు


ఎద్దులతో పొలాన్ని దమ్ము చేస్తున్న రైతు

నీరు పుష్కలం..
సాగుకు సమాయత్తం

- పెరిగిన భూగర్భజలాలు
- విస్తారంగా వరి, మొక్కజొన్న సాగు
- పొలాల్లో సందడి వాతావరణం


నాటుకు సిద్ధంగా ఉన్న వరి నారు

అవుకు, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): జీఎన్ఎస్ఎస్(గాలేరు నగరి సుజల ప్రవంతి) కెనాల్, ఎస్సార్బీసీ(శ్రీశైలం రైట్ బ్రాంచ్ కెనాల్) కాల్వ ద్వారా నీరు వచ్చి చేరుతుండటంతో అవుకు రిజర్వాయర్‌లో 3.50టీఎంసీ నీటి నిల్వ ఉంది. రిజర్వాయర్‌లో పుష్కలంగా నీరు చేరటంతో మండల వ్యాప్తంగా 20వేలు ఎకరాల్లో రైతులు పంటలను సాగుచేస్తున్నారు. దీంతో పొలా ల్లో ఎక్కడ చూసినా సందడి వాతావరణం నెలకొంది. కురుస్తున్న వర్షాలతో ఉప్పలపాడు హాయత్‌ఖాన్ చెరువు, కునుకుంట్లలోని దీక్షితులవారి చెరువు, శింగనపల్లెలోని పర్క్యులేషన్ ట్యాంకు నిండిపోయాయి. ఎస్సార్బీసీ ద్వారా వస్తున్న నీటితో మెట్టుపల్లె బాలికుంట చెరువు, వేములపాడు చెరువులు జలకళను సంతరించుకున్నాయి. రిజర్వాయర్‌కు నీరు చేరటం, కురుస్తున్న వర్షాలతో భూగర్భజలాలు పెరగటంతో బోర్లు, బావుల కింద పంట లను రైతులు సాగు చేస్తున్నారు. కొన్నిచోట్ల వరి నాటుకు పొలాలను ట్రాక్టర్లతో, ఎద్దులతో దమ్ము చేస్తుండగా, మరికొన్ని చోట్ల వరి నాట్లు వేస్తున్నారు. మండలంలో వరి 10వేలు ఎక రాలు, మొక్కజొన్న 5వేలు ఎకరాలు, మిరప 2వేలు ఎకరాలు, కంది 800 ఎకరాలు, మినుము 210 ఎకరాలు, సాగు అవుతుండగా మిగతా పొలాల్లో వేరుశనగ, పత్తి, పసుపు, హార్టికల్చర్ పంటలను సాగుచేస్తున్నారు.

నాడు 50 బస్తాలు..
నేడు 10 బస్తాలే..!

- గణనీయంగా తగ్గిన పచ్చిమిర్చి దిగుబడి
- 50 కేజీల బస్తా రూ.1,000 మాత్రమే
- తెగుళ్లతో రైతులు కుదేలు
- ప్రభుత్వమే ఆదుకోవాలని మొర


డి.వనిపెంట పొలంలో కుప్పగా పోసిన పచ్చిమిర్చి

చాగలమర్రి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): పచ్చిమిర్చి నాడు ఎకరానికి 40 నుంచి 50 బస్తాలు దిగుబడి రాగా ఈఏడాది 2 బస్తాల నుంచి 10 బస్తాలు మాత్రమే దిగుబడి వచ్చింది. ధర కూడా వారం రోజుల క్రితం 50 కేజీల బస్తా ధర రూ.3వేలు పలకగా ప్రస్తుతం రూ. 1,000 మాత్రమే పలుకుతోంది. దిగుబడి గణనీయంగా తగ్గడం, మిర్చి పంటను తెగుళ్లు కూడా దెబ్బతీశాయి. రుద్రవరం, చాగలమర్రి, శిరివెళ్ల, పాణ్యం, బనగానపల్లె మండలాల్లో పచ్చిమిరప సాగు చేస్తున్నారు. జిల్లాలో 12,362 హెక్టార్లలో సాధారణంగా మిర్చి సాగు చేస్తుంటారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 4,420 హెక్టార్లు మాత్రమే సాగు చేశారు. తెగుళ్ల వల్ల మిరప దెబ్బతింటుండటంతో రైతులు సాగువైపు ఆసక్తి చూపడం లేదు. దీంతో సాగు విస్తీర్ణం తగ్గింది.

సబ్‌డివిజన్ పరిధిలో ఇలా..
ఆళ్లగడ్డ సబ్‌డివిజన్ పరిధిలోని చాగలమర్రి, రుద్రవరం, ఆళ్లగడ్డ, ఉయ్యాలవాడ, శిరివెళ్ల, దొర్నిపాడు మండలాల్లో 1,000ఎకరాల దాకా పచ్చిమిర్చి పంట సాగుచేశారు. ఒక్క చాగలమర్రి, రుద్రవరం మండలాల్లో 500 ఎకరాలకు పైగా మిరప పంట సాగు చేశారు. కాయలు కోత సమయంలో 50 బస్తాల ధర రూ.1,000 మాత్రమే పలుకుతోంది.

ఎకరాకు రూ.లక్ష వరకు పెట్టుబడి
ఎకరాకు సుమారుగా 40 వేల మొక్కలను నాటుతున్నారు. మందులు, కూలీలు, కలుపు నివారణ కోసం ఎకరాకు రూ.80 వేలు నుంచి రూ.లక్ష వరకు ఖర్చు చేస్తున్నారు. ఈ ఏడాది తెగుళ్లు సోకడం, దిగుబడి లేకపోవడంతో ఎకరాకు రూ.20వేలు కూడా రావడం లేదు. ఒక్కో ఎకరాకు సుమారు రూ.60వేలు వరకు నష్టపోతున్నారు. కూరగాయల మార్కెట్‌లో కేజీ రూ.50 నుంచి రూ.80 వరకు విక్రయిస్తున్నారు. రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం కూరగాయలు సాగు చేసే రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

తెగుళ్లతో నష్టపోతున్నాం



రెండెకరాల్లో మిరప పంట సాగు చేశా. ఎకరాకు రూ.90వేలు పెట్టుబడి పెట్టా. తెగుళ్లతో పంట భారీగా దెబ్బ తింది. వచ్చిన మిరప పంట కూలీలకు, రవాణా ఖర్చులకే సరిపోతున్నది.

● ఈశ్వర్‌రెడ్డి, రైతు, కొత్తపల్లె

తెగుళ్లు సోకి తగ్గిన దిగుబడి



మిరప పంటకు తెగుళ్లు సోకి దిగుబడి తగ్గింది. ఆశించిన ధర ఉన్నా పంట దిగుబడి లేక నష్టపోతున్నాం. మిరప పంట సాగుకు ఎకరాకు రూ.లక్ష వరకు ఖర్చు చేశా. పండిన పంటను మార్కెట్‌కు తీసుకెళ్తే రవాణా ఖర్చులు కూడా రావడం లేదు.

● బయన్న, రైతు, డి.వనిపెంట

అయ్యో... పాపం!

మృత్యువు ఎప్పుడు.. ఏ రూపంలో వస్తుందో ఎవరు ఊహించగలరు. సంతోషంగా ఉన్నవారిని సడన్‌గా తన ఒడిలో లాగేసుకుంది. కన్నవాళ్లకు గర్భశోకం మిగిల్చింది. మృత్యువు కబళించిన తీరు చూస్తే అయ్యే పాపం.. ఎంత ఘోరం..! జరిగిందంటూ అందరి చేత కన్నీళ్లు పెట్టిస్తుంది. పదేళ్లకే నూరేళ్ల నిండాయి ఆ చిన్నారులకు.. సరదా కోసం వెళ్లి మృత్యుఒడికి చేరి కన్నవారికి కడుపు కోత మిగిల్చారు ఆ ఆరుగురు.. వారంతా పదేళ్ల చిన్నారులు.. ఒకే పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్నారు.. మిత్రులంతా కలిసి ఆడుతూ పాడుతూ బుధవారం ఒడికి వెళ్లి వచ్చారు. సరదా కోసం గుంత వద్దకు వెళ్లారు. స్నాన్నం చేసేందుకు గుంతలో దిగారు. ఒక్కరి తర్వాత ఒకరు రక్షించండి.. రక్షించండి అంటూ రోదనలు పెట్టారు. వారి రోదనలతో భయపడ్డ ఒడ్డున ఉన్న చిన్నారి పరుగుపరుగున వెళ్లి జనాన్ని పిలుచుకు వాడు. అప్పటికే వారిలో ఐదుగురు మృత్యువాత పడ్డారు. ఒకరు కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతుండగా ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈఘటనతో చిగిలి గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.


కిన్నెర సాయి


మహబూబ్‌బాషా


భీమేష్


వినయ్


శశికుమార్


సాయికిరణ్


సంఘటనా స్థలం వద్ద గుమికూడిన ప్రజలు

కర్నూలు/ఆస్పరి/ఆదోని/ఆదోని రూరల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): అయ్యోపాపం ఎంత ఘోరం జరిగిందంటూ బుధవారం చిగిలిలో జరిగిన విషాద ఘటన ఊరు ఊరినే కన్నీటి శోకసంద్రంలో ముంచేసింది. ఉదయం నుంచి సాయంకాలం దాకా బడిలో గురువులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విన్నారు. తోటి విద్యార్థులతో కలసి సందడి చేశారు. బడి వదలగానే గ్రామ సమీపంలోని ఎర్రగరుసు నీటి గుంతల్లో సరదాగా స్నానాలు చేయాలని అనుకున్నారో ఏమో.. ఇంటికెళ్లి పుస్తకాల సంచులు పెట్టేసి ఐదు తరగతి చదివే ఏడుగురు విద్యార్థులు ఆ నీటి గుంట వద్దకు చేరు కున్నారు. నీటిలో దిగి క్షణాల్లో ఆనీటిలో మునిగిపోయారు. నీటి మునుగుతూ రక్షించండి.. రక్షించండి..! అంటూ చిన్నా రులు ఆర్తనాదాలు అరణ్య రోధనే అయ్యాయి. ఆరుగురు విద్యార్థులు మృత్యుఒడి చేరారు. గట్టున మరో విద్యార్థి చెప్పడంతో ఈ ఘోరం బయటకు తెలిసింది. లేదంటే ఎప్పటికి తెలిసేదో..! కన్నవాళ్ల, బంధువుల శోకంతో చిగిలి పల్లెవీధులు తడిసి ముద్దాయ్యాయి. ఆస్పరి మండలం చిగిలి గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు దాదాపు 110 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఐదవ తరగతిలో 25మంది విద్యార్థులు ఉన్నారు. అందరు విద్యా ర్థులతో పాటుగా ఎర్రబాట శశికుమార్(10), ఎర్రబాట కిన్నెరసాయి(10), కేసరం సాయికిరణ్ (10), ఉప్పలపాటి బీమా (10), గడ్ల వినయ్ (10), షేక్ మహబూబ్ (10), దుర్గాప్రసాద్ ఉదయం బడికి వెళ్లారు. గురువులు చెప్పిన పాఠాలు ఎంతో శ్రద్ధగా విన్నారు. నోట్ పుస్తకాలు రాసుకు న్నారు. మధ్యాహ్న భోజనం బడిలోనే తిన్నారు. తోటి విద్యార్థులు, మిత్రులతో ఎంతో ఆనందంగా, సందడిగా గడిపారు. సాయంత్రం బడి వదిలే వేళాయింది. అప్పుడు సమయం 3.35 గంటలు. ఇంటికి వెళ్లే బడి గంట (లాంగ్ బెల్) మోగింది. ఆ ఏడుగురు విద్యార్థులు ఇళ్లకు చేరుకొని.. పుస్తకాల సంచులు ఇంట్లోనే పెట్టేసి ముందే అనుకున్నట్లు సాయంత్రం 4.15 గంటలకు గ్రామానికి కిలో మీటరు దూరంలో ఉన్న ఎర్రగరుసు తవ్వకాలు చేసిన గుంతల్లో వర్షపు నీరు ఆగిన నీటి గుంత వద్దకు చేరుకున్నారు. ఎర్రబాట శషికుమార్, ఎర్రబాట కిన్నెరసాయి, కేసరం సాయికిరణ్, ఉప్పలపాటి బీమా, గడ్ల వినయ్, షేక్ మహబూబ్‌లు ఆడుకుంటూ సరదాగా నీటిలోకి దిగారు. ఆ గుంతలో మట్టిలో ఇరుక్కుపోయి భయంతో నీటిలో మునిగిపోయారు. అయితే.. గట్టున ఉన్న దుర్గాప్రసాద్ నీట మునుగుతున్న మిత్రులను చూసి భయంతో ఊర్లోకి పరుగు పెడుతూ వచ్చి చెప్పడంతో ఘోరం బయట ప్రపంచానికి తెలిసింది. స్థానికులు వెళ్లి నీటిలో మునిగిపోయిన చిన్నారులను బయటకు తీశారు. అప్పటికే ఎర్రబాట శషికుమార్, కేసరం సాయికిరణ్, ఉప్పలపాటి బీమా, గడ్ల వినయ్, షేక్ మహబూబ్ మృతి చెందగా, ఎర్రబాట కిన్నెరసాయి ఆదోని ప్రభుత్వ ఆస్పత్రికి రలిస్తుం డగా కన్నుమూశారు. చిన్నారులు నీటి మునిగిపోతూ రక్షించండి.. కాపాడండి.. అంటూ గట్టిగా కేకలు వేశారని, నాకు భయమేసి పరుగు పరుగున వచ్చి ఊర్లోవారికి చెప్పానని ప్రత్యేక్ష సాక్షి చిన్నారి దుర్గాప్రసాద్ చెబుతూనే భయంతో వణికిపోతున్నారు. చిన్నారుల ఆర్తనాదాలతో పాటు ప్రాణాలు కూడా క్షణాల్లో అనంతవాయువులో కలిసి పోయాయి. అంతా ఓగంటలో ఘోరం జరిగిపోయింది. ఆరుగురు తల్లిదండ్రులకు గర్భశోకం మిగిలింది.

అన్నదమ్ముల ఇంట్లో విషాదం

ఎర్రబాట రాజు, కిష్టప్ప స్వయాన అన్నదమ్ములు. వ్యవసాయ పనులే వారి జీవనాధారం. మారతమ్మ, రాజు దంపతులకు ముగ్గురు కొడుకులు సంతానం కాగా ఎర్రబాట కిన్నెరసాయి చిన్నవాడు. నాగవేణి, కిష్టప్ప దంపతులకు ముగ్గురు కొడుకులు. శశికుమార్ చిన్నవాడు. అన్నదమ్ముల పిల్లలు కిన్నెరసాయి, శశి కుమార్ ఇద్దరు కూడా ఐదో తరగతి చదువుతున్నారు. నీటి గుంటలో పడి మృ త్యుఒడి చేరడంతో అన్నదమ్ముల ఇళ్లలో విషాదఛాయలు అలుముకున్నాయి.

సీఎం చంద్రబాబు, మంత్రుల దిగ్భ్రాంతి

ఆరుగురు విద్యార్థులు నీటి కుంటలో పడి మృతి చెందారనే సమాచారం తెలియగానే సీఎం చంద్రబాబు కలెక్టరు పి.రంజిత్‌బాషాకు ఫోన్ చేసి ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్ బీసీ జనార్దన్‌రెడ్డి, ఎన్ఎండీ ఫరూక్, ఎంపీ బస్తిపాటి నాగరాజు కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఆలూరు ఎమ్మెల్యే బి.విరుపాక్షి మృతుల కుటుంబాలను పరామర్శించారు. టీడీపీ ఇన్‌చార్జి బి.వీరభద్రగౌడ్ చిన్నారుల మృతిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

ఆరుగురిని బలి తీసుకున్న గరుసు గుంతలు



చిగిలి గ్రామానికి కిలో మీటరు దూరంలో సర్వే నంబరు 195 పరిధిలో 118 ఎకరాలు విస్తీర్ణంలో పచ్చని కొండలు ఉన్నాయి. ఆకొండల్లో నాణ్యమైన ఎర్రమట్టి ఉండడం అక్ర మార్కులకు వరంగా మారింది. ఆరేళ్లుగా గరుసు తవ్వకాలతో భారీ ఎత్తున గుంతలు పడ్డాయి. నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆ గుంతలు వర్షపు నీటితో నిండిపోయాయి. ఆగుంతలకు అర కిలో మీటరు దూరంలో జడ్పీ ఉన్నతపాఠశాల, ఒకటిన్నర కిలో మీటరు దూరంలో మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల ఉంది. వర్షపు నీటితో నిండిన ఆ గుంతల్లో విద్యార్థులు స్నానాల కోసం నాలుగైదు రోజులగా వెళ్తున్నారని పోలీసులు పేర్కొంటు న్నారు.

ఆ నీటి గుంతల్లో స్నానాలు ప్రమాకరమని ఏ ఒక్కరు కూడా చెప్పలేదు. అక్రమంగా ఎర్రమట్టి తరలిం చేవాళ్లు కూడా ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోలేదు. అభం శుభం తెలియని చిన్నారులకు ఆ గుంతల్లో దిగితే మట్టిలో కూరుకుపోయి మృత్యువాత పడుతామనే పరిజ్ఞానం ఎక్కడి. నీళ్ల కనిపిస్తే చాలు సరదాగా ఈతాడుదామనే పిన్నవయస్సు వారిది. ప్రమాదమని తెలియక నీటి గుంటల్లో దిగి మృత్యువు కౌగిలికి చేరారు. చిన్నారుల మృతికి బాధ్యులెవరు..? అక్రమంగా ఎర్రమట్టి తవ్వకాలు చేసి అమ్మకాలు చేపట్టిన అక్రమార్కులా..? నియంత్రిం చడంతో విఫలమైన అధికార యంత్రాంగమా..? సమాధానం లేని ప్రశ్నలు ఇవి.

మూడు కుటుంబాలకు ఒక్కొక్కరే కొడుకులు..

ఉప్పలపాటి లక్ష్మి, రాముడు దంపతులకు కొడుకు బీమా, ఇద్దరు కూతుళ్ల సంతానం. కేసరం మమత, మారాజు దంపతులకు కొడుకు సాయికిరణ్, కూతురు సంతానం. షేక్ హసీనా. వీరవలి దంపతులకు కొడుకు షేక్ మహబూబ్, ఒక కుమార్తె ఉంది. ఈ మూడు కుటుంబాలకు ఒక్కొక్కరే కొడుకు ఉన్నాడు. వ్యవసాయ కూలీ పనులు చేస్తూ ఉన్నదాంట్లో బతికే కుటుంబాలు వారివి. విధికి వారిని చూసి కన్నుకుట్టిందేమో.. నీటి ప్రమా దం రూపంలో ఒక్కగానొక్క కుమారుడిని మృత్యువు కబళించడంతో వారి ఇళ్లలో విషాదం అమలుకుంది. గడ్ల మల్లమ్మ, ఈరన్న దంపతులకు వినయ్ సహా ఇద్దర కుమారులు, కుమార్తె సంతానం. పెద్దవాడైన వినయ్ ఇలా కన్నుమూయడంతో కన్నవాళ్ల విలపిస్తున్న తీరు చూసిన ప్రతి ఒక్కరికి కన్నీరు పెట్టింది.

ఘటనాస్థలిని పరిశీలించిన అధికారులు

చిగిలిలో నీటి కుంటలో పడి ఆరుగురు చిన్నారులు మృతి చెందారనే సమాచారం రాగానే కలెక్టరు పి.రంజిత్‌బాషా, ఎస్పీ విక్రాంత్‌పాటిల్‌లు పత్తికొండ ఆర్డీవో రామలక్ష్మి, డీఎస్పీలు హేమలత, వెంకట్రామయ్య, ఆస్పరి తహసీల్దార్ రామేశ్వరరెడ్డి, సీఐ గంగాధర్‌ను అప్రమత్తం చేశారు. తక్షణమే వారు చిగిలికి చేరుకొని ఘటనాస్థలిని పరిశీలించారు. బాధిత కుటుంబా లను పరామర్శించారు. ఘటనకు దారితీసిన పరిస్థితులను తెలుసుకున్నారు. ఆదోని సబ్ కలెక్టరు మౌర్యభరద్వాజ్ ఆదోని ప్రభుత్వాస్పత్రికి చేరుకొని కిన్నెరసాయి మృత దేహాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి చట్ట ప్రకారం ముందుకు వెళ్తామని సీఐ గంగాధర్ తెలిపారు.

తల్లిదండ్రులకు కడుపుకోత

- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కలెక్టర్ రంజిత్ బాషా

ఆస్పరి మండలం చిగిలి గ్రామంలో ఆరుగురు విద్యార్థులు మృత్యువాత పడటం చాలా దిగ్భ్రాంతికరం. చిన్నారుల మృతి తల్లిదండ్రులకు కడుపుకోతను మిగిల్చింది. చిగిలి ఘటనతో నా మనసు ఆవేదనతో నిండిపోయింది. ఆ చిన్నారుల ఆత్మకు శాంతి కలగాలి, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నా. ఈ ఘటన చిన్నారుల కుటుంబాల్లో భరించలేని దుఃఖాన్ని మిగిల్చింది. ఈ ఘటన అత్యంత దురదృష్టకరం.

స్కాలర్‌షిప్‌నకు దరఖాస్తుల ఆహ్వానం

కర్నూలు కల్చరల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): బలిజ మెరిట్ విద్యార్థుల పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్లు రోపా (రాయల (బలిజ) అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి వెంకటే శ్వర్లు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇంటర్, ఆపై చదువులు గుర్తింపు పొందిన కళాశాలలు, విశ్వ విద్యాలయాల్లో చదువుతూ80 శాతం మార్కులు కలిగిన ఉమ్మడి కర్నూలు జిల్లా విద్యార్థులు ఈనెల 30 తేదీ లోగా దరఖాస్తులు పంపుకోవాలని సూచించారు. వివరాలకు ఆయా నియోజిక వర్గాల రోపా కార్యవర్గాన్ని, లేదా సెల్ నెంబరు. 85000 05992లో సంప్రదించాలని ఆయన కోరారు.

కూలిన మట్టి మిద్దె


కిందపడిన పైకపు మట్టి

బనగానపల్లె, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తమ్మడపల్లె గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బుధవారం తెల్లవారుజామున మట్టిమిద్దె కూలింది. గ్రామానికి చెందిన ఎద్దుల వెంకటేశ్వర్లుకు చెందిన మట్టిమిద్దె వర్షానికి తడిసి కూలిపోయింది. ఈప్రమాదంలో కుటుంబ సభ్యులు ప్రాణాపాయం నుంచి బయట పడ్డారు. బాధితుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తాము నివసిస్తున్న మట్టి మిద్దె కూలిపోయిందని, తనను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు.

ఖైదీలు సత్ప్రవర్తనతో శిక్షను పూర్తి చేయాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి
- మహిళా, జిల్లా జైళ్లలో తనిఖీలు


మాట్లాడుతున్న బి.లీలా వెంకటశేషాద్రి

కర్నూలు లీగల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ఖైదీలు సత్ప్రవర్తనతో శిక్షా కాలాన్ని పూర్తి చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి అన్నారు. బుధవారం పంచలింగాలలోని జిల్లా జైలును, నగరంలోని మహిళా జైలును ఆయన తనిఖీ చేశారు. ఈజైళ్లలో ఏర్పాటుచేసిన లీగల్ ఎయిడ్ క్లినిక్‌లను తనిఖీ చేసి అక్కడున్న ఖైదీ లకు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్లినిక్‌లలో ఒక న్యాయవాది, ఒక పారా లీగల్ వలంటీర్లు ఉంటారని, వారు జైళ్లను సందర్శించి ఖైదీలకు అవసరమైన న్యాయ సహాయాన్ని ఉచితంగా అందజేస్తారన్నారు. 70 ఏళ్ల వయస్సు పైబడిన ఖైదీలకు, అనారోగ్యంతో బాధపడే వారికి ఉచిత న్యాయ సహాయాన్ని అందజేస్తామని, వారికి బెయిల్ తొందరగా మంజూరయ్యేలా కృషిచేస్తామని తెలిపారు. ఖైదీలను కోర్టు వాయిదాలకు కచ్చితంగా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన జైలు అధికారులను ఆదేశించారు. ఖైదీలకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ న్యాయవాది శివరాం, జైలు అధికారులు పాల్గొన్నారు.

ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

- రాష్ట్రాభివృద్ధికి సీఎం అహర్నిశలు కృషి
- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర


పూజలు చేస్తున్న తుగ్గలి నాగేంద్ర

నంద్యాల కల్చరల్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని హోమాలు చేస్తున్నట్లు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర పేర్కొన్నారు. బుధవారం శ్రీశైలంలో కుమ్మరి శాలివాహన అన్నదాన సత్రంలో తుగ్గలి నాగేంద్ర దంప తుల ఆధ్వర్యంలో చండీ, గాయత్రీ హోమం నిర్వహించారు. సీఎం చంద్రబా రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తు న్నారని అన్నారు. ఆయనకు శ్రీశైల మల్లికార్జునస్వామి ఆశీస్సులు ఉన్నా యన్నారు. సీఎం ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు. రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని పూజలు చేస్తున్నా మన్నారు. కార్యక్రమంలో కుమ్మరి శాలివాహన సత్రం అధ్యక్షుడు బిక్షపతి, కార్యదర్శి నాగేశ్వరరావు, కోశాధికారి రోశయ్య, ఐలాపురం శ్రీనివాసులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, కుమ్మరి శాలివాహన సంఘం ప్రముఖులు పాల్గొన్నారు.

బెలుం గుహలు అద్భుతం

- డీఐజీ కోయ ప్రవీణ్

కొలిమిగుండ్ల, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): సహజ సిద్ధంగా భూఅంతర్భాగంలో ఏర్పడిన బెలుం గుహలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని డీఐజీ కోయ ప్రవీణ్ అభిప్రాయపడ్డారు. బుధవారం బెలుం గుహలను సందర్శించారు. కొలిమిగుండ్ల సీఐ మద్దినేని రమేష్‌బాబు, గుహల యూనిట్ అధికారులు ఆయనకు స్వాగ తం పలికారు. అనంతరం గుహల్లోని ముఖ్య ప్రదేశాలైన ధ్యాన మందిరం, ఊడలమర్రి, సప్తస్వరాలు, సన్యాసి మఠం, పాతాళగంగ తదితర ప్రాంతాలను సందర్శించారు. గుహల చరిత్ర, ప్రాముఖ్యత గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈగుహలు ప్రపంచంలోనే రెండో అతి పెద్ద గుహలు కావడం గర్వించదగ్గ విషయమని ఆయన అన్నారు.


గుహలను తిలకిస్తున్న డీఐజీ కోయ ప్రవీణ్

కర్నూలు జీజీహెచ్‌లో వివాదం

- సూపరింటెండెంట్ వర్సెస్ ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ



కర్నూలు హస్పిటల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జీజీహెచ్‌లో సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు ఏపీఎంఎస్ఐడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిరంజీవులు మధ్య వివాదం రగులుకుంటోంది. ఆసుపత్రిలో అభివృద్ధి పనుల విషయంలో ఇద్దరి మధ్య విభేదాలు రచ్చకెక్కాయి. ఏకంగా సమీక్ష సమావేశం నుంచి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) బయటకు వెళ్లే వరకు వచ్చింది. బుధవారం కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ చాంబర్‌లో సూపర్ స్పెషాలిటీ బ్లాక్‌లో రూ.45 లక్షలతో నెఫ్రాలజీ, యురాలజీ, న్యూరో సర్జరీ ఆపరేషన్ థియేటర్ల మరమ్మతుల పనులు, ఇతర అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమీక్షలో హాస్పిటల్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు ఆపరేషన్ థియేటర్ల పనులు ఆలస్యం అవుతున్నాయనీ, దీని వల్ల రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. నాలుగు నెలలుగా పనులు సాగుతున్నాయనీ, గతంలో పని చేసిన ఇన్‌చార్జి ఈఈ కరీముల్లా వేగంగా స్పందించేవారనీ సూపరింటెండెంట్ చెప్పడంతో ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ తీవ్ర అసహనానికి గురయ్యారు. పనుల నాణ్యతపై తనకు చెప్పకుండా ఏకంగా ఏపీఎంఎస్ఐడీసీ ఎండీకి ఎలా ఫిర్యాదు చేస్తారని ఈఈ ప్రశ్నించారు. తన సర్వీసు 35 సంవత్సరాలు ఉందని, తన ముందే గతంలో పని చేసిన ఇంజనీర్ అధికారిని పొగడటం ఏమిటన్నారు. ఏకవచనంతో పిలుస్తారా? అంటూ వాదనకు దిగారు. గతంలో పని చేసిన కరీముల్లాతోనే పనులు చేయించుకోండి అంటూ సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారు. ఈ ఘటన ప్రస్తుతం జీజీహెచ్ ఉద్యోగుల్లో చర్చనీయాంశంగా మారింది.

సమస్యల పరిష్కారానికి 'పల్లెకు పోదాం'

కర్నూలు కలెక్టరేట్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం వచ్చే వారం నుంచి 'పల్లెకు పోదాం' వినూత్న కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టామని కలెక్టర్ రంజిత్ బాషా పేర్కొన్నారు. బుధవారం ఉదయం సునయన ఆడిటోరియంలో 'పల్లెకు పోదాం' కార్యక్రమం నిర్వహణపై 80 మంది పల్లెకు పోదాం స్పెషల్ ఆఫీసర్లు, తహసీల్దార్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. నెలలో ఒకసారి పల్లెకు పోదాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముందు రోజు రాత్రి మాత్రమే ఏ గ్రామానికి వెళ్లాలనే సమాచారాన్ని అధికారులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఉదయం 8:30 గంటలకు గ్రామానికి చేరుకుని పాఠశాలలో ప్రార్థనలో పాల్గొనాలన్నారు. తహసీలార్లు, ఎంపీడీవోలు, తమ తమ బృందాలతో స్పెషల్ ఆఫీసర్ వెంట వెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు.

గిరిజన గూడేల్లో సౌకర్యాలు కల్పించాలి

ఆత్మకూరు, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): నల్లమలలోని చెంచు గిరిజన గూడేల్లో సదుపాయాలు కల్పించాలని సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు రమేష్‌బాబు, తాలుకా కార్యదర్శి ప్రతాప్ స్త్రీ, శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి విన్నవించారు. ఆత్మకూరు పర్యటన సందర్భంగా అటవీ శాఖ అతిథి గృహానికి చేరుకున్న ఆమెను వారు కలిసి గిరిజన సమస్యలను వివరించారు.

● గిరిజనులు అభివృద్ధి చెందాలంటే పీ4లో భూ పంపిణీ చేర్చాలని ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర సహా కార్యదర్శి నరసింహానాయక్, డివిజన్ కార్యదర్శి వెంకటశివనాయక్ కోరారు. బుధవారం ఆత్మకూరు పర్యటనకు విచ్చేసిన స్త్రీ, శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని స్థానిక అటవీశాఖ కార్యాలయంలో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు శ్రీనునాయక్, వెంకటేశ్వర్లు, గంగమ్మ, మూగమ్మ, వీరమ్మ, మద్దమ్మ తదితరులు ఉన్నారు.

మంత్రిని కలిసిన సొసైటీ చైర్మన్

స్త్రీ, శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి బుధవారం ఆత్మకూరు పర్యటన సందర్భంగా నూతనంగా నియామకమైన సింగిల్ విండో చైర్మన్ షాబుద్దీన్ శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి సమక్షంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తమకు ఆత్మకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా నియమించడంపై కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు కలీముల్లా, నాయకులు అన్సర్, హబీవుల్లా, అమ్మల్లా, జలీల్, గౌండబాషా తదితరులు ఉన్నారు.

'సమస్యలపై పోరాడాలి'

ఆత్మకూరు, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): ప్రతి సీపీఎం కార్యకర్త ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏసురత్నం, సీనియర్ నాయకులు రాజశేఖర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. సీపీఎం శ్రేణులు ప్రజలతో మమేకమై ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చొరవ తీసుకోవాలని అన్నారు. ఆ పార్టీ నాయకులు సుధాకర్, రణధీర్, రామ్‌నాయక్, సురేంద్ర, ఇస్మాయిల్, సద్దాం హుసేన్, స్వాములు, మారెన్న, మహ్మద్‌రఫీ, మాబాషా, దినేష్, దాసు ఉన్నారు.

బార్ ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోండి

ఆత్మకూరు, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు మున్సిపాలిటీలో బార్ అండ్ రెస్టారెంట్ దరఖాస్తులను ఆహ్వానించినట్లు ఎక్సైజ్ సీఐ ఇరిగెల మోహన్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఆత్మకూరు మున్సిపాలిటీలో మూడేళ్ల పాటు బార్ అండ్ రెస్టారెంట్ నిర్వహణకు సంబంధించి ఏడాదికి రూ.35 లక్షల లైసెన్స్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. రెండో సంవత్సరం నుంచి 10శాతం అదనంగా రుసుము చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. కాగా ఆసక్తి గల వారు ఒక్కో దరఖాస్తుకు రూ.5లక్షల నాన్-రీఫండబుల్ డిపాజిట్‌తో పాటు ప్రాసెసింగ్ రూ.10వేలతో కలిపి ఆన్‌లైన్ గానీ, ఆఫ్‌లైన్‌లో గానీ హైబ్రిడ్ విధానం ద్వారా ఈ నెల 26వ తేది సాయంత్రం 5గంటల్లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ విధంగా వచ్చిన దరఖాస్తులను ఈ నెల 28వ తేదీన కలెక్టర్ కార్యాలయంలో లాటరీ పద్ధతి ద్వారా దరఖాస్తులను ఎంపిక చేస్తామని అన్నారు. మరిన్ని వివరాలకు స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

నీట మునిగిన పంటల పరిశీలన



మల్యాలలో నీటమునిగిన పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు

నందికొట్కూరు రూరల్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మల్యాల, శాతనకోట, అల్లూరు గ్రామాలలో నీట మునిగిన పంటలను ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త అరుణ్‌కుమార్, రాఘవేంద్ర బృందం, నందికొట్కూరు వ్యవసాయ సంచాలకుడు గిరీష్, ఏవో షేక్షావలి బుధవారం పరిశీలించారు. నీట మునిగిన పంటలను రైతన్నలు ఎలా కాపాడుకోవాలో సూచనలు చేశారు. కార్యక్రమంలో రైతులు, గ్రామ రైతు సేవాకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి

పగిడ్యాల, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): అధిక వర్షాల కారణంగా రైతులు సాగు చేసిన పంటలు తెగుళ్ల బారిన పడకుండా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయాధికారి మురళీధర్ సూచించారు. నెహ్రూనగర్ గ్రామంలో బుధవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

'నానో యూరియాతో ప్రయోజనం'

గోస్పాడు, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): రైతులకు తక్కువ ఖర్చుతో వచ్చే నానో యూరియాను వాడితే పొలానికి, రైతుకు ఎంతో ప్రయోజనమని మండల వ్యవసాయ అధికారి స్వప్నిక అన్నారు. బుధవారం పసురపాడు గ్రామంలో 'పొలం పిలుస్తోంది' నిర్వహించారు. హార్టికల్చర్ అసిస్టెంట్ శ్రీకాంత్, ఏఈవో రామకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

ఎంపీడీవోకు సన్మానం

జూపాడుబంగ్లా, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రం అందుకున్న జూపాడుబంగ్లా ఎంపీడీవో గోపీకృష్ణను బుధవారం కార్యాలయంలో టీడీపీ నాయకులు దుశ్శాలువ, పూలమాలలతో సత్కరించారు. మండలాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి చేసి మరెన్నో పురస్కారాలు అందుకోవాలని యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లుయాదవ్, టీడీపీ మండల నాయకులు దేవసహాయం, కృష్ణారెడ్డి అన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'ఆ కళాశాలపై చర్యలు తీసుకోవాలి'

నంద్యాల హాస్పిటల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఓ ప్రైవేట్ కళాశాల విద్యార్థులనుంచి అధికంగా ఫీజులు వసూలు చేస్తోందని, దీనిపై చర్యలు తీసుకోవాలని డెమోక్రటిక్ విద్యార్థి యువజన సంఘం, తెలుగు రాష్ట్ర విద్యార్థి సంఘాల నాయకులు కోరారు. ఇంటర్మీడియట్ బోర్డు సీఈవో కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ సైమన్‌కు బుధవారం వినతిపత్రాలు అందజేశారు. రాష్ట్ర అధ్యక్షుడు షేక్ రియాజ్, రాష్ట్ర కార్యదర్శి ఇండ్ల జయరాజు మాట్లాడుతూ పట్టణంలోని ప్రైవేట్ జూనియర్ కళాశాల హాస్టల్ అనుమతిలేకున్నా అనధికారికంగా హాస్టల్ నిర్వహిస్తున్నారని, విద్యార్థులకు కనీస వసతుల్లేవని వారన్నారు. కళాశాలకు మైదానం, పార్కింగ్ లేకుండా ట్రాఫిక్‌కు అంతరాయం కల్పిస్తున్నారన్నారు.

పాత పెన్షన్ అమలు చేయాలి

నంద్యాల హాస్పిటల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం మాదిరిగా 57మెమో ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని 2003డీఎస్సీ ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఫోరం నాయకులు యూటీఎఫ్ ఆఫీసులో జిల్లా నాయకత్వాన్ని కోరారు. యూటీఎఫ్ తరపున ఈ నెల 25న విజయవాడలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పీవీ ప్రసాద్ కోరారు. ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను కార్యాలయంలో విడుదల చేశారు. కార్యదర్శులు అరవింద్, ఖాశీం, జాన్సన్, వెంకటేశ్, సుకుమార్, మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతకు నష్టం

● ఎడతెరిపి లేకుండా వానలు
● పొంగి ప్రవహిస్తున్న వాగులు, వంకలు
● రెండువేల ఎకరాల్లో నీట మునిగిన మొక్కజొన్న
● పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు



ఉప్పొంగి ప్రవహిస్తున్న ఎద్దులవంక వాగు

పాములపాడు, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): తుపాన్ కారణంగా గత వారం పదిరోజులుగా మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, మరో వైపు ఎగువ నల్లమల అటవీ ప్రాంతం నుంచి దిగువకు వర్షం నీరు పోటెత్తడంతో మండలంలోని వాగులు వంకలు ఏకమై సమీప పంటపొలాలను ముంచెత్తుతుండటంతో పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారు. మండలంలోని చెలిమిళ్ళ, పాములపాడు, ఇస్కాల, కంబాలపల్లి గ్రామ శివార్లలోని ఎద్దులవంక, సుద్దవంక, ఈదుల, భవనాశి వాగులు ఉప్పొంగి ప్రవహించడంతో వాగుల పరివాహక ప్రాంతాల్లోని దాదాపు రెండువేల ఎకరాలలో మొక్కజొన్న పంటలోకి నీరుచేరి రోజుల తరబడి ఉండటంతో పంటలు కుళ్లిపోయాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇస్కాల గ్రామ శివార్లలోని నందీశ్వర ఆలయం పూర్తిగా నీట మునిగింది. పాములపాడు నుండి ఇస్కాల, కొత్తపల్లి మండలాలకు వెల్లే దుద్యాల తో పాటు మరో పది గ్రామాలకు వెల్లే వాహన రాకపోకలు నిలిచి పోయాయి. భవనాశి నదిపై వంతేన నిర్మాంచాలని ఏళ్ల తరబడి ఇస్కాల గ్రామస్థులు కోరుతున్నా ప్రభుత్వాలు మారుతున్న బ్రిడ్జి నిర్మాణానికి నోచుకోక ఏటా వర్షకాలం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కూటమి ప్రభుత్వంలో నాయకులు స్పందించి వంతెన నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. పెట్టుబడులు వెచ్చించి వర్షాల కారణంగాఆ నష్టపోయిన రైతులను గుర్తించి ప్రభుత్వం పరిహారం చెల్లించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు



నీరు చేరడంతో కుళ్లిపోయిన మొక్కజొన్న పంట



భవనాశి ఉధృతికి నీట మునిగిన నందీశ్వర ఆలయం

పించన్ల తొలగింపుపై నిరసన



జూపాడుబంగ్లాలో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న వైసీపీ నాయకులు, దివ్యాంగులు



గోస్పాడులో నిరసన వ్యక్తం చేస్తున్న దివ్యాంగులు

జూపాడుబంగ్లా, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): వివిధ రకాల దివ్యాంగుల పింఛన్లు ప్రభుత్వం తొలగించడంపై వైసీపీ, సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. వందశాతం దివ్యాంగులు ఉన్నా ప్రభుత్వం విచక్షణరహితంగా తొలగించి వారిని ఇబ్బందులకు గురిచేయడం దారుణం వారు అన్నారు. మండలం మొత్తం 85 పింఛన్లు తొలగించి వారికి నోటీసులు జారిచేసి కార్యాలయాల చుట్టూ తిప్పుకోవడం సిగ్గుచేటన్నారు. వైసీపీ జిల్లా నాయకులు తిరమలేశ్వరరెడ్డి, మండల నాయకులు వైవీ రమణ, కృష్ణారెడ్డి, నాగార్జునరెడ్డి సీపీఐ నాయకులు, దివ్యాంగులు ఎంపీడీవో గోపీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. సదరం క్యాంపు సర్టిఫికేట్‌తో పాటు, ఆధార్ కలిపి దరఖాస్తు చేసుకుంటే మళ్లీ ఆన్‌లైన్ చేస్తామని, ఆందోళన చెందవద్దని ఎంపీడీవో సూచించారు.

కొత్తపల్లి: ప్రభుత్వ నిబంధనల ప్రకారం దివ్యాంగుల సర్టిఫికేట్లలో 40 శాతం పర్సంటేజీ ఉన్నప్పటికీ తమ పింఛన్లు తొలగించారని ఆయా గ్రామాలకు చెందిన దివ్యాంగులు ఇన్‌చార్జి ఎంపీడీవో ఆలంబాషాకు మొర పెట్టుకున్నారు. గతంలో తమకు పోలియో, కంటి చూపు కోల్పోవడం వల్ల సదరం క్యాంపులో వైద్యాధికారులు పరీక్షలు నిర్వహించి 40 శాతం పర్సంటేజీ ఉన్నట్లు సర్టిఫికెట్లు కూడా ఇచ్చారనీ చెప్పారు. ఇన్‌చార్జి ఎంపీడీవో మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలో 61 మంది దివ్యాంగుల పింఛన్లు తొలగించడం జరిగిందన్నారు. వీరు మళ్లీ సదరం క్యాంప్ వెళ్లి సర్టిఫికెట్ తీసుకుని వచ్చి తర్వాతనే పింఛన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు.

గోస్పాడు: మండలంలో 135 మంది దివ్యాంగుల పింఛన్లను అనర్హమైనవిగా తేల్చి లబ్ధిదారులకు నోటీసులు పంపడంతో బుధవారం వారు బుధవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. తమ అర్జీలను కార్యాలయంలో అందజేశారు. చాలామంది లబ్ధిదారులు ఎలాంటి పనులు చేయలేక కేవలం పింఛన్లతోనే జీవనం గడుపుతున్నవారికి పింఛన్ తొలగించామని నోటీసు రావడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతూ మండలంలో తొలగించిన పింఛన్లలో ఎక్కువశాతం నిరుపేదలు, నిస్సహాయులవే ఉన్నాయన్నారు. బాధితులకు న్యాయం జరగకపోతే పోరాడతామన్నారు. ఎంపీడీవో అమానుల్లా మాట్లాడుతూ మండలంలో దాదాపు 135దివ్యాంగుల పింఛన్లు తొలగించామని చెప్పారు. అయితే వీటిలో కొంతమంది పింఛన్లు తీసుకోవడానికి అర్హత ఉన్నా తొలగించారని ఫిర్యాదులు అందుతున్నాయని చెప్పారు. పింఛన్లు కోల్పోయినవారికి మరోసారి సదరం క్యాంప్ నిర్వహించి అర్హతలను బట్టి పింఛన్లను పునరుద్ధరిస్తామన్నారు.

నందికొట్కూరు: మిడ్తూరు మండలం అలగనూరు గ్రామానికి చెందిన గొల్ల రవణమ్మ, గొల్ల పెద్ద మద్దిలేటి, గొల్ల మద్దమ్మ, నడిపి మద్దిలేటిలు పుట్టుకతో అంధత్వం కలిగి ఉన్నారు. వీరికి 2011 నుంచి దివ్యాంగ పింఛన్ వస్తోంది. నేడు ప్రభుత్వం నిర్ణయం వల్ల ఈ నలుగురు వ్యక్తులు పింఛన్‌ను తొలగిస్తూ నోటీసులు జారీ చేశారు. 100 శాతం అంధత్వం ఉన్న వీరికి 40 శాతం మాత్రమే ఉన్నట్లు నిర్ధారణ చేసి నోటీసులు ఇచ్చినట్లు బాధితులు వాపోతున్నారు. పక్కన మనిషి లేకపోతే తాము ఎక్కడికి వెళ్లలేమని తమ పింఛన్ తొలగించడమేమిటని వారు వాపోతున్నారు. నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య జోక్యం చేసుకొని తమ పింఛన్ తమకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.

దోమలను నివారిద్దాం

కొత్తపల్లి, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): జాగ్రత్తలు పాటిస్తూ దోమలను నివారించుకుందామని వైద్యాధికారులు దీపా నాగవేణి, జబ్బీర్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎర్రమఠం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జానాల గూడెంలో బుధవారం దోమల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ దోమల నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని నీటి నిల్వలు ఉండకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యులు మహ్మద్ బేగ్, వైద్యసిబ్బంది ఉన్నారు.

నంద్యాల హాస్పిటల్: నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఎన్జీవో కాలనీ అర్బన్‌హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంవో సత్యనారాయణ, హెచ్ఎం సుబ్బరాయుడు, ఎస్‌యూవో వెంకటేశ్వరరెడ్డి, ఎంపీహెచ్ఏలు కె.రఘునాథరెడ్డి, శంకరాచారి, ఏఎన్ఎం కె.విజయలక్ష్మి, ఆశావర్కర్ ఎం.అరుణ, విద్యార్థులు పాల్గొన్నారు.



కొత్తపల్లిలో ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య సిబ్బంది

పర్యావరణహితంగా జరుపుకోవాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సభ్యులు

నంద్యాల కల్చరల్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): వినాయక చవితి ఉత్సవాలు పర్యావరణ హితంగా జరుపుకోవాలని ఏపీ గణేష్ ఉత్సవ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం నంద్యాల విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. రాష్ట్ర కార్యనిర్వహక సభ్యుడు బుగ్గన చంద్రమౌళీశ్వరరెడ్డి, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, సమన్వయ కార్యదర్శి పోలేపల్లి సందీప్, ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,అభిరుచి మధు, రాంప్రసాద్, రాజశేఖర్ రెడ్డి, మహేశ్వరరెడ్డి, జిల్లా స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

25న 'చలో కలెక్టరేట్': ఎస్ఎఫ్ఐ

నంద్యాల హాస్పిటల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): విద్యారంగ సమస్యలపై ఈ నెల 25న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఆర్ నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో చలో కలెక్టరేట్ పోస్టర్‌ను విడుదల చేశారు. జిల్లా కమిటీ సభ్యులు కిశోర్, సాయి, రోహిత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కారం

మహానంది, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): గోపవరం ఎస్సీ కాలనీలో మురికి నీరు పొంగి ప్రవహించడంపై జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కాలనీకి చెందిన కొంతమంది ప్రజలు సమస్యను వివరించారు. దీనిపై కలెక్టర్ స్పందించి సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో బుధవారం మండల తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో మహమ్మద్ దౌలా, ఈవోఆర్డీ నాగేంద్రుడు సమస్యను స్వయంగా పరిశీలించారు. మురికికాల్వ నీరు వెళ్లకుండా అడ్డుకట్ట వేసిన కొంతమందితో గ్రామానికి చెందిన అధికారపార్టీ నాయకులు క్రాంతికుమార్, రాముడుగౌడ్ సమక్షంలో మాట్లాడారు. దీంతో అడ్డుకట్టను తొలగించి మురికినీరు సులభంగా ప్రవహించే విధంగా అధికారులు సమస్యను పరిష్కరించారు.

గడిగరేవుల హైస్కూల్‌కు విరాళం

గడివేముల, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గడిగరేవుల హైస్కూల్‌కు దుర్గాభోగేశ్వర ఆలయ ప్రధాన అర్చకుడు శ్యామ్‌సుందర్‌శర్మ రూ.10 వేలు విరాళాన్ని బుధవారం అందజేశారు. నగదును హైస్కూల్ హెచ్ఎం చంద్రావతికి అందజేశారు. నగదుతో హైస్కూల్ విద్యార్థులకు ఐడీ కార్డులు అందజేస్తామని అన్నారు. పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభకనబరిచిన విద్యార్థులకు సర్పంచ్ రామ్మోహన్‌రెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు నగిరి శ్రీనివాసులు, భోగేశ్వర ఆలయ ప్రధాన అర్చకుడు శ్యామ్‌సుందర్‌శర్మ, విద్యా కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు నగదు బహుమతులు అందజేస్తామని ప్రకటించడం అభినందనీయం అన్నారు.

నందీశ్వరుడికి పూజలు



శ్రీశైలంలో నందీశ్వరుడికి పూజలు నిర్వహిస్తున్న వేదపండితులు



మహానందిలో..

నంద్యాల కల్చరల్, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): శ్రీశైల క్షేత్రంలోని ఆలయ ప్రాంగణంలో లోని నందీశ్వరస్వామికి బుధవారం త్రయోదశి సందర్భంగా విశేష అర్చనలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అర్చకస్వాములతో నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతో, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం, శుద్ధజలంతో అభిషేకాలు నిర్వహించారు. సాక్షిగణపతికి బుధవారం విశేషపూజలు నిర్వహించారు. శ్రీశైలం ప్రాంగణంలోని మల్లికార్జునస్వామి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికా గుండానికి పక్కనే ఉన్న వీరభద్ర స్వామికి విశేష పూజలు నిర్వహించారు. నిత్య కళారాధనలో భాగంగా కర్నూలు సూర్య కల్చరల్ అకాడమీ బృందంతో సంప్రదాయ నృత్యప్రదర్శన నిర్వహించారు.

మహానంది: మహానంది క్షేత్రంలోని నందీశ్వరునికి శ్రావణ బహుళ త్రయోదశి, మహాప్రదోషం పురస్కరించుకొని బుధవారం సాయంత్రం వేదపండితులు ఘనంగా పంచామృతాభిషేకం నిర్వహించారు. వేదమంత్రాలతో పంచామృతాలు, విశేష చూర్ణికలు, వట్టి వేరు, కురువేరు ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఇన్‌చార్జి పర్యవేక్షకుడు పసుపుల సుబ్బారెడ్డితో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మునుకుందు వాగు



గగ్గటూరు వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న మునుకుందు వాగు

పాణ్యం, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని మునుకుందు వాగు భారీ వర్షాలతో ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. వర్షాలు అధికం కావడంతో నీరు వంతెనపైకి ఎక్కిపారుతూ ప్రమాదకరంగా మారింది. ఈ వంతెనపై నిత్యం నంద్యాల, గోస్పాడు, బనగానపల్లె, ఆళ్లగడ్డ తదితర మండలాల నుంచి పెద్ద ఎత్తున కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర ఆలయానికి వస్తుంటారు. కాగా ఈ వంతెన పై నీరు ప్రవహిస్తుండడంతో కొత్తూరుకు భక్తులు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. కాగా ఈ వంతెన పై ప్రవహించే నీరు తక్కువగా ఉందన్న భ్రమతో కొందరు వాహనదారులు నీటిని దాటాలని వెళ్లి ప్రాణాలు కోల్పోయారు. ఇటీవల కర్నూలుకు చెందిన కారు వాగులో పడి ఒకరు మృతి చెందారు. పాణ్యం నుంచి గగ్గటూరు మీదుగా నంద్యాలకు వెళ్లే ప్రయాణికులకు ఈ వంతెన ప్రమాదకరంగా మారింది. వాగు వంతెన ఎత్తు పెంచాలని కోరుతున్నారు.

'డిగ్రీ కళాశాలకు స్థలం కేటాయించాలి'

పాణ్యం, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): పాణ్యం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్థలం కేటాయించాలని బుధవారం విద్యార్థులు తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి ప్రతాప్ ఆధ్వర్యంలో కళాశాల నుంచి ర్యాలీ నిర్వహించి తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కళాశాల భవన నిర్మాణానికి ఐదెకరాల స్థలం కేటాయించాలని మూడేళ్లుగా ప్రభుత్వాన్ని కోరుతున్నా నిర్లక్ష ధోరణి వహిస్తోందన్నారు. తాత్కాలికంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన నాలుగు శిథిలావస్థకు చేరిన గదుల్లో తరగతి గదులు నిర్వహించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. గదుల్లో పైకప్పు పెచ్చులు ఊడి విద్యార్థుల మీద పడుతుండడంతో చదవలేకపోదున్నారన్నారు. తహసీల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ డిగ్రీ కళాశాల స్థలానికి పాణ్యం ఎస్సార్బీసీ కాలనీలోని స్థలం కేటాయించినట్లు తెలిపారు. 4.67 ఎకరాలకు ప్రతిపాదనలు జలవనరుల శాఖకు పంపించినట్లు తెలిపారు. అనుమతి లభించగానే కళాశాలకు స్థలం కేటాయించ నున్నట్లు తెలిపారు. రాజు, శ్రీరాం, విఘ్నేష్, లక్ష్మి, అఖిల, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన

నంద్యాల హాస్పిటల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బాల అకాడమీ పాఠశాలలో సునీత ఆధ్వర్యంలో సీపీఆర్‌పై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మణిదీప్ మువ్వల, ధృవన్‌జీరెడ్డి అనే విద్యార్థులు ఆదర్శ సేవా దృక్పథంతో అమెరికా నుంచి భారత్‌కు వచ్చి అనేక పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్నారు. ప్రిన్సిపాల్ మాధవీలత మాట్లాడుతూ విద్యార్థులకు సీపీఆర్‌పై అవగాహన కల్పించి ప్రోత్సహించినందుకు మెడ్ ఇంపాక్ట్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మణిదీప్, ధృవన్‌జీరెడ్డిని ఘనంగా సత్కరించారు.

రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థితో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు

నంద్యాల హాస్పిటల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): చాపిరేవుల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి బి.వెంకటయశ్వంత్‌రెడ్డి రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం వీపీ శ్రీనివాసులు తెలిపారు. తమ పాఠశాల విద్యార్థి ఈ నెల 18, 19తేదీల్లో తిరుపతిలో జరిగిన జోనల్‌స్థాయి బాక్సింగ్ పోటీల్లో పాల్గొని ప్రతిభకనబరచి సిల్వర్‌మెడల్ సాధించాడన్నారు. గుంటూరులో జరగనున్న రాష్ట్ర స్థాయి బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో విద్యార్థి పాల్గొనన్నుట్లు తెలిపారు. విద్యార్థిని, ఫిజికల్ డైరెక్టర్ రవికుమార్‌ను హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాల అందజేత

నందికొట్కూరు, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): సినీ నటుడు చిరంజీవి జన్మదిన వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని ఎంపీపీ స్కూల్‌లోని దివ్యాంగ విద్యార్థులకు కావల్సిన ఉపకరణాలను అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షుడు నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. బుధవారం పట్టణంలోని సంతపేటలోని ఎంపీపీ స్కూల్‌లోని దివ్యాంగులకు కావల్సిన ఉపకరణాలను అందజేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటారు. జనసేన నాయకులు రామిరెడ్డి, మౌలాలి, సయ్యద్, గుడిపాడు ప్రభాకర్, మన్సూర్, చాంద్‌బాషా, జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణకు 'శక్తి యాప్'

మహానంది, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణ కోసం శక్తి యాప్‌ను రూపొందించిందని నంద్యాల శక్తి టీం హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ తెలిపారు. బుధవారం గోపవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు మహిళల చట్టాలు, శక్తి యాప్, 100,110, మాదక ద్రవ్యాలతో పాటు సైబర్ నేరాలు, బాల్య వివాహాల నివారణపై అవగాహన కల్పించారు. హెచ్ఎం మల్లికార్జున, పోలీసులు వెంకటేశ్వర్లు, రఫీ, స్నేహలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంట నమోదు తప్పనిసరి

కొత్తపల్లి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ఉద్యానపంటలు సాగు చేసే రైతాంగం తప్పనిసరిగా ఈక్రాప్ బుకింగ్ చేయించుకోవాలని ఆత్మకూరు ఉద్యానవన అధికారిణి చందన సూచించారు. బుధవారం ఆమె బావాపురం గ్రామ శివారులో రైతులు సాగు చేస్తున్న ఉల్లి, బెండ, టమోటా పంటలను పరిశీలించారు. రైతులకు సూచనలు ఇచ్చారు.

పారిశుధ్యంపై దృష్టి పెట్టాలి: డీఎల్పీవో



మాట్లాడుతున్న డీఎల్పీవో రాంబాబు

చాగలమర్రి, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పారిశుధ్యంపై కార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాలని నంద్యాల డీఎల్పీవో రాంబాబు సూచించారు. చాగలమర్రి ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తుండటంతో గ్రామాల్లో వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు ప్రబలే ప్రమాదం ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వామిత్వ సర్వేను వేగవంతం చేయాలని అన్నారు. ఇంటింటి సర్వే పూర్తి చేయాలన్నారు. ప్రతి ఇంటి కొలతలతో పాటు పలు వివరాలను నమోదు చేయాలని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో తాహిర్‌హుస్సేన్, ఈవో తారకేశ్వరి పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో నిర్లక్ష్యం వద్దు

రుద్రవరం, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ఉపాధి పనుల్లో నిర్లక్ష్యం వద్దని ఇన్‌చార్జి ఏపీవో సుబ్బన్న అన్నారు. బుధవారం ఉపాధి కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. అసంపూర్తిగా ఉన్న వాటిని గ్రామాల వారీగా పూర్తి చేయాలన్నారు. గ్రామాల సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

110 మంది పింఛన్‌దారులకు నోటీసులు

రుద్రవరం, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని 16 సచివాలయాల పరిధిలో 110 మంది పింఛన్‌దారులకు నోటీసులు జారీ చేసినట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి బుధవారం తెలిపారు. పింఛన్లు నిలిచిపోయిన వారు అప్పీలు చేసుకుంటున్నట్లు ఎంపీడీవో తెలిపారు. పింఛన్లలో తగ్గించి ఇచ్చినవి 32, 78 మందికి తొలగించారని ఆమె తెలిపారు. తొలగించిన పింఛన్‌పై అప్పీలు చేసుకుంటే ఆ దరఖాస్తులను ఉన్నతాధికారులకు పంపిస్తామని ఎంపీడీవో తెలిపారు.

బైకులు ఢీ.. ఇద్దరికి గాయాలు

కోవెలకుంట్ల, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): బైకులు ఢీకొనడంతో ఇద్దరికి గాయాలైన ఘటన బుధవారం రాత్రి పట్టణంలో జరిగింది. పట్టణంలోని జ్యోతి విద్యానికేతన్ స్కూలులో పీఈటీగా పనిచేస్తున్న పరమేశ్వర్‌రెడ్డి పనులు ముగించుకుని గ్రామమైన ఉయ్యాలవాడకు బైకుపై బయలుదేరారు. బనగానపల్లె మండలం ఇల్లూరు కొత్తపేట గ్రామానికి చెందిన వ్యక్తి జమ్మలమడుగు వెళ్లి తిరిగి స్వగ్రామానికి బయలుదేరారు. అయితే బంగ్లాకుంట వద్ద వీరి బైకులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో ఇద్దరికి గాయాలయ్యాయి. ఎస్ఐ మల్లికార్జునరెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని సమీక్షించారు. గాయపడ్డ ఇద్దరిని కోవెలకుంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వ్యక్తి అదృశ్యం

శిరివెళ్ల, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): శిరివెళ్లకు చెందిన షబ్బీర్ అనే వ్యక్తి ఈ నెల 18వ తేదీ నుంచి కనిపించడంలేదు. ఎస్ఐ చిన్న పీరయ్య బుధవారం తెలిపిన వివరాలివీ.. శిరివెళ్ల మెట్టకు వెళ్లి వస్తానని చెప్పిన వ్యక్తి తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు బంధువుల ఇళ్ల వద్ద, చుట్టుపక్కల గ్రామాల్లో విచారించారు. అయినప్పటికీ షబ్బీర్ ఆచూకీ తెలియకపోవడంతో ఆయన భార్య షబానా ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అదృశ్యం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

చాగలమర్రి, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): చాగలమర్రి గ్రామంలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న నిరంజన్, హరినరసింహులు జాతీయ స్థాయి లకోరి పోటీలకు ఎంపికైనట్లు పీడీ శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు. ఇటీవల కడప జిల్లా మైదుకూరు మేధా డిఫెన్స్ అకాడమీలో నిర్వహించిన రాష్ట్రస్థాయి లకోరి పోటీల్లో బాలుర సీనియర్ విభాగంలో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. మహారాష్ట్రాలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో రాష్ట్ర జట్టు తరపున పాల్గొంటారని అన్నారు. జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులను హెచ్ఎం జీవయ్య, సీనియర్ ఉపాధ్యాయులు కృష్ణశాస్త్రీ, మహబూబ్‌బాషా, శివశంకర్, నారాయణమూర్తి, ఉపాధ్యాయులు అభినందించారు.

ఆళ్లగడ్డ: పట్టణంలోని కేవీ సుబ్బారెడ్డి కళాశాలకు చెందిన నరసింహ అనే విద్యార్థి నేషనల్ బేస్ బాల్ పోటీ లకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్‌రెడ్డి బుధవారం తెలిపారు. నెల్లూరులో జరిగిన రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలలో ప్రతిభ కనపరి చినట్లు తెలిపారు. గురువారం మహారాష్ట్రలో జరిగే నేషనల్ బేస్‌బాల్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ప్రిన్సిపాల్‌తో పాటు పీఈటీ చెన్నయ్య విద్యార్థిని అభినందించారు.

యూపీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా చంద్రశేఖర్

డోన్ రూరల్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ అన్ ఎయిడెడ్ ప్రైవేటు స్కూల్స్ ఫెడరేషన్(యూపీఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడిగా జె.చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కర్నూలులో జరిగిన ఫెడరేషన్ రాష్ట్ర జనరల్ బాడీ సమావేశంలో సార్క్ ప్రైవేటు స్కూల్ అధినేత చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికపై డోన్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ ఫెడరేషన్ నాయకులు పురుషోత్తం, సురేష్, ప్యాపిలి షఫీ హర్షం వ్యక్తం చేశారు.

'రామ్‌కో'పై రైతు ఉద్యమం తప్పదు: సీపీఐ



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు

కొలిమిగుండ్ల, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): భూమిలిచ్చిన రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్న రామ్‌కో సిమెంట్ పరిశ్రమపై మరో రైతు ఉద్యమం తప్పదని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగనాయుడు హెచ్చరించారు. బుధవారం రైతు సంఘం జిల్లా నాయకులు సోమయ్య, పుల్లయ్యలతో కలిసి కొలిమిగుండ్లలో రామ్‌కో బాధిత రైతుల సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి సీనియర్ రాజకీయ నాయకులు, టీడీపీ నాయకుడు ఇటిక్యాల బాలిరెడ్డి హాజరై మద్దతు తెలపడం చర్చనీయాంశంగా మారింది. సీపీఐ రైతు ఉద్యమానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని, పార్టీలకతీతంగా నాయకులు కలిసి రావాలని బాలిరెడ్డి పిలుపునిచ్చారు. రైతులకు న్యాయం చేయాలంటూ రామ్‌కో అధికారులను అనేక మార్లు కలిసి విజ్ఞప్తి చేసినా వారు పెడచెవిన పెడుతున్నారని సీపీఐ రంగనాయుడు విమర్శించారు. రైతులకు సంబంధించి పది డిమాండ్లు రామ్‌కో ముందు ఉంచినట్లు తెలిపారు. దీనిపై స్పందించకుంటే రాష్ట్ర స్థాయిలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. రైతు సంఘం శ్రీకాంతరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

నందిపాడులో పారిశుధ్య పనులు

కొలిమిగుండ్ల, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నందిపాడు గ్రామంలో కాలువ పూడికతీత పనులు చేపట్టినట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి రాఘవరెడ్డి బుధవారం తెలిపారు. వర్షాకాలం కావడంతో నీటి ప్రవాహం సాఫీగా సాగేలా కాలువలను శుభ్రం చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

మాట నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబు

ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి

డోన్ టౌన్, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని చెప్పి ఇచ్చిన హామీలను అమలు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట నిలబెట్టుకున్నారని డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి అన్నారు. ఇరిగేషన్ డీఈ చంద్రశేఖర్, ఏఈ హరికిషన్‌తో కలిసి బుధవారం మండలంలోని గుండాల, చనుగొండ్ల, తిరునాంపల్లె గ్రామాల్లో పర్యటించారు. చనుగొండ్ల, తిరునాంపల్లె గ్రామాల్లోని చెరువులను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చెరువుల నీటి సామర్థ్యాన్ని, అభివృద్ధి చేసేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులకు తమ పంట పొలాలకు చెరువు ద్వారా నీటిని అందించాలని ఇరిగేషన్ శాఖ అధికారులను సూచించారు. రైతులు నీటిని వినియోగించుకుని పంటలను పండించి మంచి దిగుబడులు పొందాలన్నారు. చనుగొండ్ల గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. గూండాల గ్రామంలో చెన్నకేశవస్వామిని దర్శించుకున్నారు. అనంతరం గ్రామ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. దేవాలయ అభివృద్ధికి సహకరిస్తామని చెప్పారు. అలాగే



తిరునాంపల్లెలో చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కోట్ల

తిరునాంపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ లక్కసాగరం లక్ష్మిరెడ్డి, మాజీ ఎంపీపీ శేషఫణిగౌడు, కమలాపురం సర్పంచ్ రేగటి అర్జున్ రెడ్డి, చనుగొండ్ల వెంకోబరావు, చనుగొండ్ల శ్రీరాములు, ఆలంకొండా గిడ్డారెడ్డి, ఆలంకొండ గిరిప్రసాద్ రెడ్డి, శ్రీవర్ధన్ రెడ్డి, గుండాల నారాయణ స్వామి, యు.కొత్తపల్లి శ్రీను, ధర్మవరం సంజీవుడు, గుండాల శ్రీను, రూరల్ ఎస్ఐ మమత పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడి



రైతులకు సూచనలు ఇస్తున్న శాస్త్రవేత్త

దొర్నిపాడు, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల రైతులు సేంద్రియ ఎరువులు వాడటం వలన తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించవచ్చని శాస్త్రవేత్తలు రవిప్రకాష్‌రెడ్డి, బ్రీడింగ్ సైంటిస్ట్ వెంకటరమణమ్మ అన్నారు. బుధవారం మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో ఏవో ప్రమీల ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాస్త్రవేత్త రవిప్రకాష్‌రెడ్డి, వెంకటరమణమ్మ హాజరయ్యారు.వారు మాట్లాడుతూ వర్షాలు ఎక్కువగా కురిసినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. అనంతరం మినుము పంటను పరిశీలించారు. వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు ఉన్నారు.

బీసీ రాజారెడ్డిని కలిసిన ఎస్ఐ

బనగానపల్లె, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): బనగానపల్లె ఎస్ఐగా పదవీ బాధ్యతలు స్వీకరించిన టి.కల్పన బుధవారం బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డిని ఆయన కార్యాలయంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. బనగానపల్లె పట్టణంలో ప్రశాంత వాతావరణానికి ఇబ్బందులు కలుగకుండా శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రజజలకు రక్షణ కల్పించడం, బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేయాలని ఆయన ఎస్ఐని కోరారు. ముఖ్యంగా మహిళలకు నిష్పక్షపాతంగా న్యాయం చేయాలని విజ్ఞప్తిరు. స్టేషన్‌కు వచ్చిన మహిళా సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించాలని బీసీ రాజారెడ్డి ఎస్ఐని కోరారు.



బీసీ రాజారెడ్డికి పూల మొక్క అందజేస్తున్న ఎస్ఐ కల్పన

గంగాదేవి, పోతురాజు గ్రామోత్సవం

అవుకు, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రామాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో గంగాదేవి, పోతురాజు విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు గురువారం తెలిపారు. కార్యక్రమాల్లో భాగంగా రెండో రోజు ఉదయం నక్షత్ర నవగ్రహ జపాలు, హోమాలు, అభిషేకాలు, మధ్యాహ్నం 1-30 గంటలకు వీధుల్లో గంగాదేవి, పోతురాజు గ్రామోత్సవం నిర్వహించారు. టీడీపీ నాయకుడు ఎస్ రామకృష్ణారెడ్డి ఆలయం వద్దకు చేరుకొని పూజల్లో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజలు చేశారు. శుక్రవారం విగ్రహాల ప్రతిష్ఠతో కార్యక్రమాలు ముగియనున్నట్లు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన



కన్యకా పరమేశ్వరి ఆలయంలో కుంకుమార్చన చేస్తున్న మహిళలు

చాగలమర్రి, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): చాగలమర్రిలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రావణ మాసం సందర్భంగా బుధవారం మహిళలు సామూహికంగా అమ్మవారికి కుంకుమార్చన చేశారు. సంయోజిత కన్వీనర్ లక్ష్మీదేవి, ఎస్ఎస్ఎఫ్ కన్వీనర్ భవానీదేవి ఆధ్వర్యంలో అమ్మవారికి చీర, సారె సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామికి పూజలు

కొలిమిగుండ్ల, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కనకాద్రిపల్లె గ్రామంలో వెలసిన ప్రసిద్ధ అయ్యప్పస్వామి ఆలయంలో శ్రావణ మాసం బుధవారం విశేష పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు సంప్రదాయ అభిషేకాలు, పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించారు. గీతాపారాయణం కార్యక్రమం నిర్వహించారు.

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడి

చాగలమర్రి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): పంటలకు సస్యరక్షణ చర్యలతోనే అధిక దిగుబడులు సాధించవచ్చని ఆళ్లగడ్డ ఏడీఏ విజయశేఖర్ తెలిపారు. బుధవారం చాగలమర్రి గ్రామంలో పొలం పిలు స్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ సబ్‌డివిజన్‌లో ఈ ఏడాది మొక్కజొన్న పంట అధికంగా సాగు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏవో రంగసేతాజీ, ఏఈవో మంజుల, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రేపు మెగా రక్తదాన శిబిరం

చాగలమర్రి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): సహారా షషల్ సర్వీస్ బ్లడ్ డోనార్స్ ఆధ్వర్యంలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని అధ్యక్షుడు ఉసేన్‌బీలాల్, ఉపాధ్యక్షుడు కరీముల్లా తెలిపారు. చాగలమర్రిలోని వాసవీ డిగ్రీ కళాశాల ఆవరణలో ఈ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

ఏపీవోగా ఉమామహేశ్వర్ బాధ్యతలు

చాగలమర్రి, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): చాగలమర్రి ఉపాధి ఏపీవోగా ఉమామహేశ్వర్ బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఏపీవోగా విధులు నిర్వహిస్తున్న ఖాశీం సాహెబ్ నంద్యాల ఉపాధి పీడీ కార్యాలయానికి బదిలీ అయ్యారు. రుద్రవరం ఏపీవోగా ఉన్న ఉమామహేశ్వర్ చాగలమర్రి ఏపీవోగా బదిలీపై వచ్చారు. ఆయన మాట్లాడుతూ ఉపాధి పథకంలో నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో టీఏలు, ఎఫ్ఏలు ఉన్నారు.

పొలం గట్లకు గండ్లు



రుద్రవరంలో గట్లకు పడిన గండ్లను పూడుస్తున్న రైతులు

రుద్రవరం, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): రుద్రవరం మండలంలో గత ఐదురోజుల నుంచి కురిసిన వర్షానికి పొలం గట్లు కోతకు గురయ్యాయి. పొలం కూడా కోతకు గురైంది. బుధవారం రైతులు కోతకు గురైన పొలం గట్లకు మట్టి సంచులు వేసి సరి చేస్తున్నారు. మరలా వర్షం కురిస్తే ఎలా అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

దోమల నివారణపై అవగాహన

బేతంచెర్ల, ఆగస్టు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన ర్యాలీని బుధవారం నిర్వహించారు. జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. వైద్యాధికారి డా. అబ్దుల్ ఆలీం ముర్తుజావలి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డా.అబ్దుల్ ఆలీం, ముర్తుజావలి, సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు, ఆరోగ్య పర్యవేక్షణ అధికారి అబ్దుల్ గఫార్, హెల్త్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్లు రామాంజనేయులు, విజయకుమార్, ఆరోగ్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

డోన్ రూరల్: మండలంలోని లచ్చుంపల్లె గ్రామంలో దోమల వ్యాప్తి, వ్యాధుల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు గ్రామంలో డాక్టర్ రాంభూపాల్, హెల్త్ సూపర్‌వైజర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటలక్ష్మి, సిబ్బంది వెంకట కుమార్ రెడ్డి, పెద్దక్క, సువర్ణ, శ్రీదేవి పాల్గొన్నారు.

చాగలమర్రి: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, అప్పుడే దోమల నివారణ సాధ్యమవుతుందని ఆళ్లగడ్డ మలేరియా సబ్‌యూనిట్ అధికారి శివచంద్రారెడ్డి అన్నారు. బుధవారం చాగలమర్రిలో ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బందితో కలిసి ర్యాలీ చేశారు.



రంగాపురం పీహెచ్‌సీ ఎదుట ఆరోగ్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న జిల్లా మలేరియా అధికారి వెంకటేశ్వర్లు

వైద్యశాలలో ప్రతిజ్ఞ చేశారు. వైద్యురాలు అంజలి, సీహెచ్‌వో రమణమ్మ, సూపర్‌వైజర్ రామలింగా రెడ్డి, ఆరోగ్య విస్తరణాధికారులు వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, హెచ్ఈ మనోహర్, ఎల్‌టీ నాయక్, ఫార్మాసిస్టు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారి లిఖిత్‌రెడ్డి సూచించారు. అహోబిలంలో ప్రపంచ దోమల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మలేరియా నిర్మూలన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి నుంచి గ్రామంలోని పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. జడ్పీ హైస్కూల్‌ను సందర్శించి విద్యార్థులకు దోమలు కుట్టడం వల్ల వచ్చే వ్యాధి, వాటి లక్షణాల గురించి వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటరమణ, అసిస్టెంట్ రామారావు, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి కృషి

సంజామల, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): రాజకీయాలకు అతీతంగా సహకార సంఘం పరిధిలోని గ్రామాల రైతులకు సేవ చేసే భాగ్యం దొరకడం తన అదృష్టమని, రైతు సంక్షేమానికి కృష చేస్తామని పేరుసోమల సహకార సంఘానికి నూతనంగా అధ్యక్ష పదవికి ఎన్నికైన మంచాల తులసి రెడ్డి అన్నారు. బుధవారం పేరుసోమల సహకార సంఘంలో నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. అధ్యక్షుడిగా తులసి రెడ్డి డైరెక్టర్లుగా గంగుల చంద్రశేఖర్ రెడ్డి, షాకినాబీతో సహకార సంఘాల అధికారి లక్ష్మీనారాయణ ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ స్వార్థ ప్రయోజనాలు, రాగ ద్వేశాలకు తావివ్వకుండా రాజకీయాలకు అతీతంగా సహకార సంఘం రైతుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తనకు అధ్యక్ష పదవికి సహకరించిన రోడ్లు భవనాల శాఖా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి నమ్మకాన్ని వమ్ము చేయకుండా రైతులకు సేవ చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. టీడీపీ సీనియర్ నాయకులు బెలుం సురేష్



తులసిరెడ్డితో ప్రమాణం చేయిస్తున్న సహకార సంఘాల అధికారి

రెడ్డి, మంచాల మద్దిలేటిరెడ్డి, కాణాల కేశవరెడ్డి, శంకర్‌రెడ్డి, పీలా వెంకటేశ్వర్లు, సహకార సంఘం మాజీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు, నాగిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రామిరెడ్డిపల్లె సర్పంచ్ వీరప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ టీఎన్ ప్రసాద్, కేవీ రమణారెడ్డి, డాక్టర్ కేవీ నరసింహారెడ్డి, కేవీ రాజశేఖర్ రెడ్డి, కృష్ణారెడ్డి, బండి ప్రతాప్‌రెడ్డి, డీలర్ మహేశ్వరరెడ్డి, సహకార సంఘం సీఈవో పెద్దయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'హిందూ ధర్మ ప్రచారానికి ప్రత్యేక కార్యక్రమాలు'

ఆళ్లగడ్డ, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి):. మారు మూల గ్రామాలకు సైతం హిందూ ధర్మ ప్రచారానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సమరసేత సేవా ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు విష్ణు తెలిపారు. అహోబిలంలోని లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో బుధవారం సమావేశం నిర్వహించారు. విష్ణు మాట్లాడుతూ సమర సేవా ఫౌండేషన్ ఆంధ్ర ప్రాంత సమావేశాలను మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నామని చెప్పారు. అఖిల భారత ధర్మ జాగారణ సహప్రముఖ్ శ్రీఅలే శ్యాం, అహోబిలం అర్చకులు శ్రీవత్సన్, జిల్లా కన్వీనర్ మాధవరెడ్డి, జిల్లా సహాయ కన్వీనర్లు సల్లా నాగరాజు, సత్యంరెడ్డి, ధర్మప్రచారక్ శివప్రసాద్, నరసింహారావు, పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

ప్యాపిలి, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎస్ఐ మధుసూదన్ సూచించారు. పట్టణంలోని బైపాస్ రోడ్డులో బుధవారం వాహనాల తనిఖీ చేశారు. అధిక లోడుతో, లైసెన్స్‌లు లేని వాహనాలను పట్టుకొని జరిమానా విధించారు. అనంతరం డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని సూచించారు

గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠ

బేతంచెర్ల, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని హుశేనాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ ఆలయంలో గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠ బుధవారం వైభవంగా నిర్వహించారు. ఎంపీపీ నాగభూషణరెడ్డి, వైసీపీ మండల నాయకుడు బుగ్గన చంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామచంద్రుడు, ఆదాము, వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ రంగస్వామి, కౌన్సిలర్ చింత నాగిరెడ్డి, సర్పంచ్‌లు శ్రీరాములు, కోడే వెంకటేశ్వర్లు, చిట్టి వేణుగోపాల్ రెడ్డి, మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వరరెడ్డి, జాకీర్ హుస్సేన్ పాల్గొని పూజలు చేశారు.

రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

కొలిమిగుండ్ల, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): సాగు సమయంలో విత్తనాల కొనుగోలు, విత్తనశుద్ధి తదితర వాటిపై రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని నంద్యాల వ్యవసాయ శిక్షణ కేంద్రం ఏడీఏ చెన్నయ్య సూచించారు. మండలంలోని కల్వటాల, నందిపాడు గ్రామాల్లో బుధవారం రైతు సదస్సులు నిర్వహించారు. రసాయనక ఎరువుల వాడకం, దుష్ఫలితాలు, భూసార పరీక్షలు, పంటల్లో సస్య రక్షణ చర్యలు తదితర వాటిపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శిక్షణ కేంద్రం ఏవో వెంకటేశ్వరరెడ్డి, మండల వ్యవసాయాధికారి నాగేంద్రప్రసాద్ ఏఈవో నాగరాజు, జయదీప్, రైతులు పాల్గొన్నారు.

దుకాణంలో చోరీ

కొలిమిగుండ్ల, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇటిక్యాల సమీపంలో హనుమాన్ జంక్షన్ రెస్టారెంట్‌కు ఎదురుగా ఉన్న దుకాణంలో చోరీ జరిగింది. కనకాద్రిపల్లెకు చెందిన కాటసాని పుల్లారెడ్డి దుకాణం నిర్వహించుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మంగళవారం రాత్రి బంకు మూసివేసి ఇంటికి వెళ్లాడు. బుధవారం వచ్చి చూడగా బంకు రేకు తొలగించి, అందులోని నగదు, సిగరెట్ బాక్సులు, ఇతర సామాగ్రి ఎత్తుకెళ్లారని, వీటి విలువ రూ.20 వేలు ఉంటుందని పుల్లారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

రుద్రవరం, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆలమూరు గ్రామానికి చెందిన లక్ష్మి (37) చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. ఎస్ఐ మహ్మద్ రఫీ తెలిపిన వివరాలివీ.. లక్ష్మి అనే మహిళ ఈ నెల 19న విష ద్రావణం తాగి ఆత్మహత్యయత్నం చేశారు. చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు ఆమెను కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లక్ష్మికి భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు. తాగుడుకు బానిసై.. మానుకోలేక ఆత్మహత్య చేసుకున్నట్లు ఆమె తమ్ముడు వెంకట రమణ ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వైభవంగా శ్రీకృష్ణుడి పల్లకీ ఉత్సవం

కొలిమిగుండ్ల, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): కొలిమిగుండ్లలో శ్రీకృష్ణుడి పల్లకీ ఉత్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. త్రైతసిద్ధాంతం, ప్రబోధ సేవాసమితి, ఇందూ జ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో ఈనెల 16న కొలిమిగుండ్ల సాయి బాబా గుడి వద్ద శ్రీకృష్ణుడి ప్రతిమను ప్రతిష్ఠిచి, ఐదు రోజుల పాటు పూజలు నిర్వహించారు. బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళల కోలాటం, ఆధ్యాత్మిక ప్రవచనాలు, మేళతాళాల సంగీతం శ్రోతలను ఆకట్టుకుంది. త్రైత సిద్ధాంతం సభ్యులు బాబు, హరి, అశోక్, నవీన్, టీడీపీ నాయకులు ఇటిక్యాల బాలిరెడ్డి, అందెరాము స్వామి వారికి పూజలు నిర్వహించారు.

డోన్ రూరల్: మండలంలోని ధర్మవరం గ్రామంలో బుధవారం రాత్రి కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా ముగిశాయి. కృష్ణాష్టమి ముగింపు వేడుకల్లో జరిగిన ప్రత్యేక పూజల్లో గైనకాలజిస్టు డాక్టర్ సుంకన్న పాల్గొన్నారు. ఆయనతో పాటు ఎన్ఎస్‌యూఐ నాయకులు తెలుగు విజయకుమార్, సుబ్బు యాదవ్, తదితరులు పాల్గొన్నారు. మాణిక్య ప్రభు సేవా సమితి సభ్యులు డాక్టర్ సుంకన్నను సత్కరించారు.

గూటుపల్లెలో ప్రారంభమైన ఉరుసు

బేతంచెర్ల, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని గూటుపల్లె గ్రామంలో వెలసిన హజరత్ సయ్యద్ షా అబ్దుల్ రెహిమాన్ ఇద్రుస్ బాషా ఖాద్రి ఉరఫ్ పెద్దరాజు స్వాముల వారి ఉరుసు బుధవారం గంధంతో ప్రారంభమైంది. గూటుపల్లె పెద్దరాజు స్వాముల ఉరుసు మహోత్సవాలు దర్గా పీఠాధిపతి శ్రీగురు సయ్యద్ అక్బర్‌బాషా ఖాద్రీ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. బుధవారం రాత్రి పీఠాధిపతి గురు సయ్యద్ అక్బర్ బాషా ఖాద్రీ ఇంటి నుంచి గంధం గ్రామ వీధుల గుండా ఊరేగింపుగా దర్గా చేరుకుంటుంది. ఈ సందర్భంగా ఫకీరుల విన్యాసాలు, భక్తులను ఆకట్టుకుంటాయి. గురువారం ఉరుసు, శుక్రవారం కిస్తీ ఉంటాయన్నారు. 20, 21 ఆటల పాటలు, కావాలీలు, ఉర్దూ, తెలుగు భాషల్లో ఉపన్యాసాలు ఉంటాయని, 22న ఫకీరుల సభ కేతు తారికేతు విచారణలు జరుగుతాయని తెలిపారు.

విద్యార్థులకు నగదు బహుమతులు

ఉయ్యాలవాడ, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని మాయలూరు గ్రామ ఉన్నత పాఠశాలలో గతేడాది పదో తరగతి పూర్తి చేసిన ముగ్గురు విద్యార్థులకు నగదు బహుమతులు అందించినట్లు ప్రధానోపాధ్యాయుడు షరీఫ్ తెలిపారు. బుధవారం గోవిందపల్లె గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత చామల చంద్రశేఖర్‌రెడ్డి ఈ బహుమతులు అందించారు. పది ఫలితాల్లో క్లాస్ ఫస్ట్ వచ్చిన నాగహేమలతకు రూ.5 వేలు, ద్వితీయస్థానం సాధించిన సుధీర్‌కు రూ. 3వేలు, తృతీయస్థానం సాధించిన అభిషేక్‌కు రూ.2వేలు ఇచ్చారు.

వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి

ఉయ్యాలవాడ, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ అధికారులు సూచనలు, సలహల మేరకు ఎరువు, విత్తనాలు వాడాలని మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి సూచించారు. తుడుమలదిన్నె గ్రామ రైతులతో బుధవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతులు వేసిన వరి, మొక్కజొన్న పంటలకు తగు మోతాదులో ఎరువులు, క్రిమి సంహరక మందులు వాడాలన్నారు. అధికంగా వాడటం వల్ల నేల సారవంతాన్ని కోల్పోతుందన్నారు. అధికారులు సూచివచిన మేరకే ఎరువులు వాడితే అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో ఏఈవో రాణెమ్మ, రైతులు ఉన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

కోవెలకుంట్ల, ఆగస్టు 20(ఆంధ్రజ్యోతి): కంపమల్ల గ్రామంలో పారిశుధ్య పనులను ఎంపీడీవో భరణి బుధవారం పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ పారిశుధ్య పనులను ఉదయం 6గంలకు కంపమల్ల గ్రామానికి వెళ్లి పరిశీలించి ఫొటో అప్‌లోడ్ చేసి ఉన్నతాధికారులకు పంపించినట్లు తెలిపారు. విధులకు గైర్హాజరైతే చర్యలు తప్పవని ఎపీఈడీవో హెచ్చరించారు.